18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 18 సెప్టెంబర్ 2024 పేజీలు : 14

# మణికొండలో ప్రజాపాలన దినోత్సవం



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 16): మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, పాల్గొని ప్రారంభించారు. అనంతరం స్వాభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛ భారత్ అనే నినాధంతో సెంట్రల్ హోమ్ మినిస్టర్ మరియు అర్బన్ అఫెర్స్ సూచన మేరకు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ పురపాలక శాఖ మరియు సిఎమ్‌డిఎ ఆదేశానుసారం కౌన్సిలర్స్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ నరేందర్ ప్రతిజ్ఞ చేసి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాల్గుణ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎంతో మంది త్యాగాల ఫలితంగానే

# తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది...

- అందరి సహకారంతో జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా
- రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17):ఎంతో మంది త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతీయ జెండా ఆవిష్కరణ గావించారు. తెలంగాణ గీతాలాపన అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... మిగతా 3లో





### బాలాపూర్ లడ్డు వేలం పాట చరిత్రలో ఈ యేడు

# రికార్డు బ్రేక్ చేసింది

- లడ్డు గతం కన్నా 3 లక్షల ఒక వెయ్యి అధికం పలికింది
- ఆరుగురి మధ్య హోరా హోరిగా వేలం పాట
- బాలాపూర్ నివాసి బిజెపి సీనియర్ నాయకుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి
- భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బాలాపూర్ లడ్డు బహుకరిస్తా..



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 17): ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బాలాపూర్ గణనాథుని లడ్డు 30.01 లక్షలకు దక్కించుకున్న బాలాపూర్ నివాసి బిజెపి సీనియర్ నాయకుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని బాలాపూర్ గ్రామంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడా విగ్నేశ్వరుని నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజ చేసిన ఆది దేవుని ప్రసాదం లడ్డు వేలం గతంలో కన్నా ఈ ఏడాది ప్రపంచ చరిత్రలో రికార్డు బ్రేక్ చేసింది. చివరిగా ఆరుగురి మధ్యలో గణనాథుని లడ్డు వేలంలో హోరా హోరీగా జరిగిన సంఘటనలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సింగిల్విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి దక్కించుకోవడం ఆయన హర్షం వ్యక్తం చేశారు. మిగతా 2లో

# పదేళ్ళు దోచుకుని దాచుకున్నారు..!

- రజాకార్లను మించి బీఆర్ఎస్ పాలన
- ప్రభుత్వరంగ సంస్థల చైర్మెన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్: తెలంగాణ ఉద్యమం, పాలన పేరుతో గత పదేళ్ళుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ ప్రజలను మోసం చేసి దోచుకుని దాచుకు న్నారని రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మెన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శించారు. మంగళవారం పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిగతా 2లో



### ఎంతో మంది మహనీయుల

# త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ

- జిల్లాను అభివృద్ధి పథంలో ముందుంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- శాసన మండలి సభ్యులు డా.పట్నం మహేందర్ రెడ్డి
- మేడ్చల్ కలెక్టరేట్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం
- ఆహుతులను అలరించిన కళాకారులు ఆలపించిన గీతాలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17): ఎంతోమంది మహానీయుల అసమాన త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ, ఆ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని మన జిల్లాను అభివృద్ధి పథంలో ముందుంచేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని శాసన మండలి సభ్యులు మాజీ మంత్రి డా.పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మిగతా 3లో

# వాడేశారు...వదిలేశారు...!

- ఎన్నికల వేళలో అధికార యంత్రాంగం తీరు
- ఆరు నెలలైనా అందని అద్దె
- పెండింగ్‌లో రూ. 19.81 లక్షలు
- లబోదిబోమంటున్న అద్దె వాహనదారులు

**వారంతా ఫైనాన్స్ కంపనీలలో అప్పులు చేసి వాహనాలు కొన్నవారే.. బండి చక్రం తిరిగితే గాని వారి జీవన చక్రం సాఫీగా సాగదు.. పొట్ట కూటికోసం రోజంతా అద్దెకు వాహనాలు నడుపడం వారి పని. అలా వచ్చిన దాంతో అప్పులు తీర్చుకుంటూ కుటుంబపోషణ చేసుకుంటున్న వారి జీవితాల పట్ల గత ఎన్నికలు గుదిబండగా మారాయి. సాఫీగా సాగిపోతున్న వారిని ఆ ఎన్నికలు కాస్త ఇప్పుడు అప్పుల పాలు చేశాయి. ఎన్నికల విధుల కోసం అద్దె వాహ నాలను తెప్పించుకున్న అధికారులు నేటికి ఆయా వాహనాలకు సంబందించిన బిల్లులు చెల్లించక పోవడంతో అమాయకులు లబోదిబోమంటున్నారు.**



షాద్‌నగర్ , మేజర్‌న్యూస్ : గతంలో ముగిసిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్సి, ఎంపి ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూత్ ల వారిగా పర్యవేక్షించేందుకు, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం గస్తీ కోసం షాద్‌నగర్ నియోజకవర్గంలో అధికార యంత్రాంగం అద్దె వాహనాలను లీజుకు తీసుకున్నారు. ఇలా తీసుకున్న వాహనాలలో ఫోర్ వీలర్ తో పాటు స్కూల్ బస్సులు , మినీ బస్సులు కూడా ఉన్నాయి. ఒక్కో ఫోర్ వీలర్ వాహనానికి అద్దె రు. 2080 కాగా డ్రైవర్ బత్తా కలుపుకుని రు. 2600 చె ల్లిస్తామని అధికారులు ప్రైవేటు వాహనదారులతో ఒప్పదం కుదుర్చుకున్నారు. ఇంతవరకు అంతా బాగానే ఉంది. అనుకున్న ప్రకారం ఎన్నికల విధుల్లో రాత్రింబవళ్ళు అధికారులు ఎక్కడికి వెళ్ళాలన్నా వాహన దారులు అక్కడికి వెళ్ళారు. అనుకున్న ప్రకారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్సి, ఎంపి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. దీంతో అదికారులు హమ్మయ్య తమ పని అయిపోయిందంటూ ఊపిరి పీల్చుకున్నారు. వాహనదారుల సంగతేంటి...?

షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎన్నికల విదుల్లో 76 ఫోర్ వీలర్ వాహనాలను అధికారులు ఉపయోగించారు. అందులో 30 వాహనాలను 15 రోజుల పాటు రాత్రిపగలు లేకుండా తిప్పారని అద్దె వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక సిసి కెమెరాల పర్యవే క్షణతో 3 వాహనాలు 55 రోజుల పాటు తిరుగగా 3 రోజుల పాటు 70 బస్సులను ఎన్నికల కోసం అదికారులు వాడుకున్నారు. అలా వాడుకున్నందుకు గాను ఫోర్ వీలర్ వాహనాలకు మొత్తం రు.11,81,590 అద్దె చెల్లించాల్సి ఉంది. అదేవిదంగా బస్సులకు 8 లక్షల రూపాయలు చెల్లించాలి. అంటే అధికారులు ఎన్నికల కోసం వాడిన వాహనాలకు రు. 19.81 చెల్లించాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఎన్నికలు ముగిసి ఆరు నెలలు దాటుతున్నా అధికారులు వాహనదారులకు చెల్లించాల్సిన అద్దెను చెల్లించడం లేదని వారు వాపోతున్నారు. అద్దె కోసం అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా తమ గోడు టప్టించుకోవం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపట్నం , రాజేంద్ర నగర్ నియోజకవర్గాల్లో ఎన్నికల కోసం వాడిన వాహనాల అద్దెను అదికారులు ఎప్పుడో చెల్లించారని షాద్‌నగర్‌లో మాత్రం ఎందుకిలా చేస్తున్నారని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. వాహనాల అద్దె చెల్లించాలని డిమాండ్ చేస్తు పలుమార్లు తహ శీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేసినా ఫలితం శూన్యంగా ఉందని లబోదిబోమంటున్నారు. వాహనాల ఫైనాన్స్ చెల్లించేందుకు అప్పులు చేశామని..ఇప్పుడు పరిస్థితి అంతా ఆగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల్లో గెలిచిన రాజకీయ నాయకులైనా స్పందించి అధికార యంత్రాంగంతో తమకు న్యాయంగా రావలసిన బకాయిలను చెల్లించేలా చూడాలని కోరుతున్నారు.

## షాబాద్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



షాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17) :షాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఎగురవేశారు. షాబాద్ పోలీస్ స్టేషన్ లో సీఐ కాంతారెడ్డి, తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ ఎండీ అన్వర్, ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీడీఓ అపర్ణ, ఎంఈఓ కార్యాలయంపై ఎంఈఓ శంకర్రాథోడ్, మండలంలోని 41 గ్రామ పంచాయతీ కార్యాలయాలో ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పచాయతీ కార్యదర్శులు జాతీయ జెండా ఎగర వేశారు. ఈ కార్యక్రమంలో 41 గ్రామపెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేట్‌లో ప్రజా పాలన దినోత్సవం



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17) ప్రజా పలన దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఆజం అలీ ఎంపీడీవో కార్యాలయం లో రవిచంద్ర కుమార్ రెడ్డి , పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజకుమార్, ప్రత్యేక అది కారి రాజా రత్నం, జాతీయ జెండా ఎగరవేశారు. ఎంపీడీవో ఆఫీస్ లో జెండా ఎగర వేసిన అనంతరం ప్రభుత్వం ఆదేశించిన కార్యక్రమాలను చక్కగా నిర్వహిస్తామని అధికారులు, వివిధ పార్టీల నాయకులు ప్రమాణం చేశారు.



## సెపెంబర్17ని తెలంగాణ విమోచన దినంగానే నిర్వహించాలి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెపెంబర్ 17) : సెపెంబర్ 17 రోజు సందర్భంగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ ఆద్వర్యంలో జాతీయన జండాను ఆవిష్కరించారు. అనంతరం ఆర్టీసీ కార్మికులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈసందర్భంగా దేవేందర్ మాట్లాడుతు... నిరంకుశ నిజాం నుండి తెలంగాణకు విముక్తి కలిగిన రోజు కావున ఈ రోజును తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రభూత్వం గుర్తించాలని అన్నారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 17): ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోతెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాని ఎగరవేశారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ యం.యల్.ఏ క్యాంప్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం చందన చెరువు కట్ట పైన గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘన నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి , కార్పొరేషన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి,కార్పొరేటర్లు,కో-ఆప్షన్ సభ్యురాలు స్నేహాలత,బి.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులు,నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ళు దోచుకుని దాచుకున్నారు..!

**మొదటిపేజీ తరువాయి...** రజాకార్ల కంటే ఘోరంగా బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ ప్రజలను పీక్కుతిన్నారని ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారన్నారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించారని ఆర్థిక దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు. ప్రజలను రెచ్చగొట్టి తెలంగాణ ఉద్యమం పేరిట వందల మంది ఉద్యమకారుల ప్రాణాలను బలిగొన్న బీఆర్ఎస్ ఎన్నడూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ప్రజలకు కుటుంబపాలన నుండి విముక్తి కల్పించారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం సెప్టెంబరు 17 న అధికారికంగా విమోచన దినోత్సవం జరపలేదని సీఎం రేవంత్ రెడ్డి ధైర్యంగా అదే రోజున ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించడం గొప్పవిషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకట్రాంరెడ్డి, నాయకులు బాబర్‌ఖాన్, అగ్గనూరి విశ్వం, చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, కొంకళ్ళ చెన్నయ్య, శ్రీకాంత్ రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, దంగు శ్రీనివాస్ యాదవ్, అగ్గనూరి బస్వం, విజయ్‌కుమార్ రెడ్డి, బాబు నాయక్, ఖాదర్ ఘోరి, ముబారఖ్ ఖాన్, ఖదీర్,పెంటయ్య, తోకల దామోదర్ రెడ్డి, జాంగారి రవి, డాకం మనీష్‌కుమార్, లింగారెడ్డి గూడ అశోక్, టిజి శ్రీనివాస్, యువ నాయకులు ప్రవీణ్, బచ్చలి నరేష్, దిలీప్ కుమార్, మంగ మధు, అర్జున్ లక్ష్మన్, మన్నె రవి, విజయ్‌కుమార్, కావలి జగన్, అన్వర్, రోమియో రమేశ్, సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### బాలాపూర్ లడ్డు వేలం పాట చరిత్రలో ఈ యేడు

## రికార్డు బ్రేక్ చేసింది



**మొదటిపేజీ తరువాయి...** వేలం పూర్తయిన తర్వాత బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు శోభయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ... భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఆది దేవుని లడ్డు బహుకరిస్తానని తెలిపారు. భారతదేశంలోని కరోనా సమయంలో వ్యాక్సిన్ తయారుచేసి యావత్ దేశ ప్రజలందరికీ ఉచితంగా అందించిన ప్రధాని, ఆ మహమ్మారినీ పారదోలిన ఘనుడు నరేంద్ర మోడీ ఆయన మహాశక్తి అని కొనియాడారు. దాదాపు బాలపూర్ లడ్డును నాలుగైదు సార్లు కైవసం చేసుకోవాలని ముందుకు వచ్చిన అందినట్లే అంది అందకుండా వెళ్ళే, కానీ 30 ఏళ్లకు ఆది దేవుడు నాకు దక్కించడం చాలా ఆనందంగా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కొంత లడ్డు ప్రసాదాన్ని బాలపూరు గ్రామస్తులకు వివిధ పోలీస్ శాఖ బృందాలకు అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో బాలపూర్ గణనాథని దర్శించుకున్నారు.

## మణికొండలో ప్రజాపాలన దినోత్సవం



# బలిదానాలతోనే తెలంగాణకు స్వాతంత్ర్యం : చైర్మన్ మధుమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు17:ఎంతో మంది బలిదానాలు,త్యాగాలతోనే తెలంగాణ నిజాం నియంతృత్వం నుంచి స్వాతంత్ర్యం పొందిందని మున్సిపల్ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యలయంలో జెండా ఆవిష్కరించారు.అనంతరం మధుమోహన్ మాట్లాడుతూ... తెలంగాణ నిజాం మెడలు వంచి రాజకార్ల పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగించిన ఆనాటి మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ సాహస ధైర్యాలను కొనియాడక తప్పదు ఆ మహనీయుడు హైదరాబాద్ సంస్థనాన్ని ఆపరేషన్ పోల్లో కేవలం మూడు తెలంగాణలో నలుమూలల చుట్టుముట్టి భారత సైన్యం నిజాం సర్కార్ ని లొంగదీసుకుని భారత దేశంలో విలీనం చేసుకొని నిజాం గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు ఈరోజు తెలంగాణ విమోచన దినోత్సవంఆనాటి చేది జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఈరోజు తెలంగాణ అవతరణ దినోత్సవాలు అధికారికంగా చేపట్టడం ఆనందదాయక మని అన్నారు. నాటి రజాకాలను తరిమికొట్టడానికి ఎంతోమంది వీర యోధులు వీరభనికలు తమ ప్రాణాలను అర్పించి తెలంగాణ విముక్తి కోసం రజాకార్ల తో ఎన్నో పోరాటాలు చేశారు ఆనాడు అమరులైన వారికి నమస్సుమాంజనులు సమర్పిస్తూ వారిని స్మరణ చేసుకోవడం మన బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్ బి వెంకటరాం, కౌన్సిలరు బాకీ విలాస్,నాయకులు శివయ్యగౌడ్,సుధాకర్, మేనేజర్ పర్వతాలు అర్వో జంగయ్య, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, తుక్కు గూడ మున్సిపాలిటీ బిల్ కలెక్టర్లు వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేల మంది అమరుల త్యాగంతోనే తెలంగాణ విలీనం

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రాజు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ :వేల మంది కమ్యూనిష్టు వీరులు అమరులై తమ రక్తాన్ని తర్పణంగా అందించడంతోనే తెలంగాణ విలీనం సాధ్యమైందని సిపిఎం జిల్లా కార్యద ర్శి వర్గ సభ్యులు ఎన్ రాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని యూనివర్సల్ మినీ ఫంక్షన్ హాల్‌లో సిపిఎం పార్టీ శాఖ కమిటీ ఆద్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుద పోరాట 76 వ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం నాయకుడు శ్రీను నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు తెలంగాణ సమాజం అనుభవిస్తున్న స్తేచ్ఛా వాయువుల వెనక వేలాదిమంది కమ్యూనిష్టుల త్యాగం దాగి ఉందన్నారు. వెట్టిచాకిరికి వ్యతిరేఖంగా మెదలైన పోరాటం క్రమంగా భూపోరాటంగా మారిందని అన్నారు. దున్నే వాడికే భూమి దక్కాలని నినదించిందన్నారు. ప్రపంచ చరిత్రలో అయిదు ఏళ్ళ పాటు సాగిన సుదీర్ఘ పోరాటం గురించి బిజేపి మతోన్మాద పార్టీలు రెండు వర్గాల మద్య జరిగిన పోరాటంగా చిత్రీకరించడం తగదన్నారు. తెలంగాణ సాయుద రైతాంగ పోరాటంలో ఏమాత్రం సంబందం లేని బిజేపికి తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. రాజకీయ అవసరాల కోసం చరిత్రను మారుస్తున్నారన్నారు. రైతాంగ పోరాట దాటికి తట్టుకోలేక నిజాం



రాజు చేతులె త్తేసిన సమయంలో పటేల్ సైన్యాలు రంగంలోనికి దిగి సాయుద పోరాటాన్ని అనచివేశారన్నారు. లేదంటే నిజాం రాచరికం కుప్పకూలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఏటూరి కుర్మయ్య, ఈశ్వర్ నాయక్, బేరి శ్రీనివాస జంగయ్య, గోపాల్, బలరాం నాయక్, భుజంగ రెడ్డి, జైపాల్ రెడ్డి, వెంకటేశ్, వెంకట రమణ, ఆంజనేయులు గౌడ్, పద్మారెడ్డి, ముఖిత్, శేఖర్,రాజు నాయక్, ప్రజా సంఘాలనాయకులు వెంకటయ్య, నర్సింలు, బాలయ్య, శివారెడ్డి తదితలరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా గణేష్ శోభాయాత్ర

## ★ముచ్చర్లలో 1.46 లక్షకు లడ్డూ ప్రసాదం దక్కించుకున్న మహేందర్







కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): తొమ్మిది రోజులు భక్తుల మధ్య ఘనంగా పూజలు అందుకుని గణేష్ నిమజ్జనం కార్యక్రమం శోభాయనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో గణేష్ శోభయాత్ర కోలాహాలంగా నిర్వహించారు. భక్తి పాటలతో భజనలు,మహిళలు కోలాటాలు, డీజే సౌండ్‌లో యువకులు నృత్యాతలతో గ ణనాయకుల విగ్రహాలను గంగమ్మ చెంతకు తీసుకెళ్ళారు. ముచ్చర్ల గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ ప్రసాద వేలం పాటలో బీజేవైయం రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్ రూ.1 లక్ష 46 వేలకు దక్కించుకున్నారు. ఈసందర్భంగా మహేందర్ మాట్లాడుతూ.. నవరాత్రులు పవిత్రంగా పూజలు అందుకున్న వినాయకుని మహాప్రసాదం లడ్డూ దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రజలందరు ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో క్షేమంగా ఉండాలని భగవంతుని ఆకాంక్షించారు. హిందూ ధర్మకోసం కృషి చేస్తాని తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిద్దాల రమణ, సభ్యులు చేగూరి బీరప్ప,మొగిళ్ళ కిషన్, తల్లోజు నందీశ్వర్, ఇంజమూరి రామచంద్రారెడ్డి, బక్క మల్లేష్, సిద్దాల శ్రీనివాస్, చేగూరి మల్లేష్, బండ నర్సింహ, వెంకటేష్, అంజనేయులు,కుమ్మరి వెంకటేష్, శ్రీశైలం,కుమార్, శ్రీకాంత్, యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

★కొత్తూర్‌లో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూ ప్రసాదం దయ్యాల ఈరాములు, దక్కించుకున్నారు. కార్యక్రమంలో దయ్యాల శ్రీకాంత్, రాజు, పరమేష్, దేవేందర్, విజయ్, రవితేజ, అనిల్, మధు, శ్రీకాంత్, పర్వతాలు,తిరుపతి, చిన్నమూతి అంజయ్య పాల్గొన్నారు.

★కొత్తూర్‌లో దాతికింద గణేష్ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన లడ్డూ ప్రసాదంలో వేలం పాటలో దయ్యాల రమేష్ 18 వేల రూపాయలకు అందుకున్నారు. కార్యక్రమంలో కాసోజు జ్ఞానేశ్వర్, సతీష్ చారీ, మీగడ చెన్నకేశ్వర్, దయ్యాల అనిల్, కమ్మరి శరత్ తదితరలు పాల్గొన్నారు.

# వినాయకుడి పూజలో పాల్గొన్న అందేలా శ్రీరాములు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17):జల్ పల్లి మున్సిపాలిటీ సబితా ఇంద్రారెడ్డి కాలనీలో శివాలయం దేవస్థానంలో ప్రతిష్టించిన గణనాధుడి పూజలో సోమవారం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందేలా శ్రీరాములు యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ. గణనాథుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నారు. మన హిందూ సాంప్రదాయపరకారం ప్రజలందరూ మండపాలలో నెలకొల్పిన గణనాధునికి ప్రత్యేక పూజలు చేస్తూ, పేద ప్రజల ఆకలి తీర్చేందుకు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో వినాయకుడి చల్లని చూపులు ప్రతి ఒక్కరికి ఉండాలని, అదేవిధంగా వినాయక నిమజ్జనాలు ప్రజలందరూ శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివాలయం దేవస్థాన కమిటీ సభ్యులు వీరబత్తిని రాజేందర్, కొప్పుల సంతోష్ కుమార్, నల్ల గిన్నెల శ్రీకాంత్, చంద్రకాంత్, వెంకటేష్, నరేష్ నాయక్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



కేశంపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17): భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రొల్లు రఘురాం గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నరు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు లెంకపోతుల మధుసూదన్ గౌడ్, మండలఉపాధ్యక్షులు కంచుకోట నర్సింలు, బాయిగడ్డ ఐలయ్య, జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు మోటే శ్రీనివాస్ , జిల్లా ఎస్ సి మోర్చఉపాధ్యక్షులు సిలివేరు లింగయ్య , పద్మ కృష్ణయ్య , తట్టేపల్లి నరసింహ, శివాజీ, బీజేవైఎం అధ్యక్షులు పాలాధి శ్రీనివాసులు, కొత్తింటి మల్లేష్,పాండురంగారెడ్డి,యుగంధర్,శక్తి కేంద్ర ఇన్చార్జిలు బుసమోని కృష్ణయ్య దాన గళ్ళ మహేష్, బండ వెంకటేష్, కమలేకర్ వెంకటేశ్వర్ జి, స్వామయ్య, భక్తవత్సలా, కంచుకోట మహేష్, కరెడ్ల నరేందర్ రెడ్డి, రావుల రాకేష్, వడ్డే కుమార్,మద్దూరు క్రాంతి, గంధం కోటి, జంగాచారి, మహేందర్, గోగి కార్ నర్సింగ్, గోగీకర్ రాహుల్, పుట్నాల శ్రీనివాస్, నక్క శ్రీనివాస్, పద్మ శ్రీనివాస్, పట్నాల సుధాకర్, లెంక పోతుల శివ గౌడ్,భార్గవ లక్ష్మి, తదితరులు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేలంపాటలో లడ్డు ప్రసాదం దక్కించుకున్న, ఆదిరెడ్డి సమత రాఘవేందర్ రెడ్డి

## యాచారం మండలంలోనే అత్యధికం లడ్డు 1. 20 వేలు



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 17):మండల పరిధిలో నజ్దిక్ సింగారం గ్రామానికి చెందిన అదీరెడ్డి సమత రాఘవేందర్ రెడ్డి సోమవారం చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని లడ్డు ప్రసాదాన్ని లక్ష ఇరవై వేల ఒక్క రూపాయలకు వేలంపాటలో కైవసం చేసుకున్నారు. వేలం పాటలో పొందిన లడ్డు ప్రసాదాన్ని గ్రామంలో వారందరికీ పంచిపెట్టి సకలజనులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని గణపయ్యను కోరుకున్నారు. యాచారం మండలంలోనే అత్యధికంగా లడ్డు ప్రసాద వేలంపాటలో ధర పలికినట్టు పేర్కొంటున్నారు. లక్షల 20 వేల ఒక రూపాయి పెట్టి కొన్న లడ్డును ప్రజలందరికీ పంచిపెట్టడం ఎంతో ఆదర్శంగా ఉందని సమతా రాఘవేందర్ రెడ్డి దంపతులను గ్రామస్తులు మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

# వెళ్ళిరావయ్యా... మహా గణపయ్యా

● చిర్యాల్ ఎన్.జె.ఆర్ కాలనీలో కన్నుల పండుగల మట్టి గణపయ్య నిమర్జన వేడుక

● 2లక్షల 8వేలు పలికిన వినాయక లడ్డు... స్వంతం చేసుకున్న మెట్టు శ్రీకాంత్ రెడ్డి



ఎన్.జె.ఆర్ కాలని లడ్డును దక్కించుకున్న మెట్టు శ్రీకాంత్‌రెడ్డి.

కీసర, మేజర్‌న్యూస్ఃఏ మొక్కు మొక్కామో గణపయ్య మిమ్ము నవరాత్రులు పవిత్రంగా పూజలు చేసుకొని పుణ్యులమైయ్యాము అంటూ చిర్యాల్ ఎన్.జె.ఆర్ కాలనీ వాసులు సంబరాలు చేసుకున్నారు. ప్రకృతి పరిరక్షణ బాధ్యత కలిగిన ఎన్. జె.ఆర్ కాలనీవాసులు నాలుగేళ్లుగా మట్టి గణపయ్యను కాలనీలో నెలకొల్పి సమాజానికి ఓ బాధ్యతను గుర్తుచేస్తున్నారు. కాగా ఈ యేడు కాలనీ వాసులు గణేష్ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసుకొని అధ్యక్షులుగా కె.రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా పి.మనిదీప్, ప్రధాన కార్యదర్శి, ఆర్గనైజర్‌గా ఎ.వి.వి తిరుపతి రెడ్డి, కోశాధికారిగా కె.అంజిరెడ్డిల సారథ్యంలో వినాయక నవరాత్రులు కాలనీవాసుల సహకారంతో విజయవంతం చేసుకున్నారు.

**మూడు రోజులు ప్రత్యేక పూజలు...**

చిర్యాల్ ఎన్.జె.ఆర్ కాలనీ అసోసియేషన్ నవరాత్రుల్లో భాగంగా మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం సరస్వతి పూజ, శుక్రవారం కుంకుమ పూజ, శనివారం 9 హోమగుండాలతో 51మంది దంపతుల చేత యాగం, ఆదివారం అన్న సంతర్పణ వంటి ఆధ్యాత్మిక వైదిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో జరిపించారు.

**ఎన్.జె.ఆర్ కాలనీ లడ్డు ధర 2లక్షల 8వేలు....**

నవరాత్రుల్లో భాగంగా పురోహితులు భోజనపల్లి సుందరచార్యులు చేత ప్రత్యేక పూజలు అందుకున్న ఘననాధుడి లడ్డు 2లక్షల 8వేలు పలికింది. గంటన్నర పాటు ఎంతో ఉత్సహాభరితంగా సాగిన ఎన్.జె.ఆర్ కాలనీ గణపయ్య లడ్డును కాలనీవాసి మెట్టు శ్రీకాంత్ రెడ్డి దక్కించుకున్నారు. అయితే ఆయనకు అదేస్థాయిలో కాలనివాసి రంగు చంద్రశేఖర్ 2లక్షల 7వేల పాటతో తీవ్ర పోటీని ఇచ్చారు. అనంతరం కాలనీ అసోసియేషన్ సభ్యులు వారికి ప్రత్యేకంగా సన్మానించి శోభయాత్రతో సమీపంలోని శ్రీ లక్ష్మీనృసింహ స్వామి ఆలయం ముందున్న చెరువులో నిమర్జనం చేసి వెళ్ళిరావయ్యా...బొజ్జ గణపయ్య అంటూ కైలాసానికి సాగనంపారు. కార్యక్రమంలో కాలని సంయుక్త కార్యదర్శి ఎస్.భరత్ కుమార్, సభ్యులు టి.నర్సింహ గౌడ్, ఎస్.శేఖర్, బి.సూర్య నారాయణ్, వై.గిరీష్, బి.బాలకృష్ణ రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమం.

## హడావుడిగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

● బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, జయశంకర్ సార్, తెలంగాణ తల్లి చిత్రపటాలు లేకుండానే జాతీయ జెండా ఆవిష్కరణ



బషీరాబాద్ ,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17)ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 17 సెప్టెంబర్ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా పేరు పెట్టి అధికారికం గా ప్రకటించారు. అంతేకాక అధికారికంగా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సహితం కార్యదర్శులు ప్రత్యేక అధికారులతో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఇది ఇలా ఉండగా బషీరాబాద్ మండల కేంద్రంలోని శ్రీ శక్తి ఉపాధి భవనం ముందు 10 దాటిన జెండా ఎగరని పరిస్థితి నెలకొంది. అని స్థానికులు ఉద్యమకారులు తెలంగాణ తల్లి వ చిత్రపటం, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటం, మహాత్మా గాంధీ ,అంబేద్కర్, చిత్రపటాలు లేకుండా జెండా ఎలా ఆవిష్కరించారని చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ ఆదేశాలను సైతం పట్టించుకోని అధికారులపై ఎలాంటి చర్యలు ఉంటాయో వేచి చూడాలి.

## స్వామివారి సేవల్లో తీన్మార్ మల్లన్న కుటుంబసభ్యులు



తీన్మార్ మల్లన్న సతీమణి మమతకు ఆలయన జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం.

కీసర,మేజర్‌న్యూస్ఃచీర్యాల్ శ్రీలక్ష్మీనృసింహ్మ స్వామివారిని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కుటుంబసభ్యులు దర్మించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మంగళవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తల్లి, సతీమణి మమతలు ఆలయానికి విచ్చేస్తున్నట్లు సమాచారం తెలిసిన ఆలయ చైర్మన్ తనయుడు మల్లారపు హరి వారిని సాదరంగా ఆహ్వానించారు. గర్భగుడిలోని స్వామివారికి వారిచేత ప్రత్యేక పూజలు నిర్వహించపజేశారు. అనంతరం వారికి ఆలయ పండితుల వేధపండితుల మంత్రోచ్ఛరణాల మధ్య స్వామివారి ఆశీర్వాచనం చేసి ఆలయ జ్ఞాపికను అందజేశారు. ఈమేరకు మల్లన్న సతీమణి మమత మాట్లాడుతూ చీర్యాల్ స్వామివారి దర్శనం తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. గతంలో తాను ఓ కోరిక కోరుకున్నానని అది నేరివేరినందున తిరిగి స్వామివారి దర్శనంకు విచ్చేశానని తెలిపారు.

## మృతురాలి అంత్యక్రియలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



మర్పల్లి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17)ఃమర్పల్లి మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన మాల సమ్మమ్మ (75) అనారోగ్యంతో బాధపడుతు సోమవారం రాత్రి మృతి చెందింది. గ్రామస్తుల ద్వారా అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి మృతురాలి అంత్యక్రియల 5 వేల రూపాయలు పంపించారు. స్థానిక నాయకులు గ్రామంలో ని మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో అబ్రహం, రమేశ్, పెంటయ్య, అంతయ్య, బల్ రాజ్, కిష్టయ్య, అమృతయ్య తదితరులు పాల్గొన్నారు.



దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ ప్రణీత.

దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా కార్యాలయ ఆవరణలో " తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం "సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. అనంతరం ఆమె "స్వచ్ఛత హి సేవ 2024 "కార్యక్రమంలో భాగంగా గ్రామ మరియు పట్టణ ప్రాంతాల పరిసరాల పరిశుభ్రతపై అవగాహన తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా అందరు కలిసికట్టుగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగమణి, మున్సిపల్ మేనజర్ వెంకటేశం, కౌన్సిలర్లు కొత్త హేమలత ,వరగంటి వెంకటేష్ ,రామారం శ్రీహరి గౌడ్ , సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, ప్రజా ప్రతినిధులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.... కీసర,మేజర్‌న్యూస్ః

## వినాయకుడి శోభాయాత్రలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

● స్వయంగా భక్తులకు ప్రసాదం అందజేసిన స్పీకర్



శోభాయాత్రలో స్పీకర్ ప్రసాద్ కుమార్.

వికారాబాద్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17)ఃవికారాబాద్ పట్టణంలో మంగళవారం జరిగిన గణేష్ నిమజ్జన శోభ యాత్రలో రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన అన్ని ఉత్సవ కమిటీల,కుల సంఘాల,వర్తక సంఘాల స్టేజిల వద్దకు వెళ్లి మాట్లాడారు.అనంతరం వినాయకుడి శోభాయాత్రలో పాల్గొనేందుకు వచ్చిన భక్తులకు ప్రసాదం స్వయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సి.మంజుల రమేశ్, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, హైదరాబాద్ రేంజ్ ఐజీ సత్యనారాయణ, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి,టౌన్ సీఐ నాగరాజు, నాయకులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



భక్తులకు ప్రసాదం అంద జేస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్.

## స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వికారాబాద్ ఆర్టీసీ డిఎం జి.అరుణ



స్పీకర్‌కు జ్ఞాపిన అందజేస్తున్న డిఎం అరుణ.

వికారాబాద్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17)ఃవికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి.అరుణ మంగళవారంఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రసా ద్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఆమెతో పాటు డిపో సిబ్బంది, తదితరులున్నారు.

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా

## ఎస్పీ ఆఫీస్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎస్పీ నారాయణ రెడ్డి



ఎస్పీ ఆఫీస్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17)ఃతెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి జిల్లా ప్రజలందరికీ, పోలీస్ సిబ్బందికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి,వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,ఏఆర్ డీఎస్పీ వీరేష్,ఎఓ జోతిర్మనీ,ఎస్బీ ఇన్స్‌పెక్టర్ డివిపి రాజు,డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు, ఆర్ఐలు అంజాత్ పాషా, డేవిడ్,జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్,ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17): మండలం కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవంన్ని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రొల్లు రఘురాం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది వారు మాట్లాడుతూ...పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన కేసీఆర్ కి బుద్ధి చెప్పి అధికారం నుంచి దొరల పాలన నుంచి విముక్తి కలిగించి వారి ప్రభుత్వాన్ని కులగొట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు అని అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టి రేవంత్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేయడం జరిగింది .కానీ వారు కూడా తెలంగాణ దొరల పాలన గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ కూడా నడవడం చాలా బాధాకరం గా ఉంటుంది అన్నాను.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపకుండా మళ్లీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తుంది.ప్రజలు గత ప్రభుత్వనికి బుద్ధి చెప్పినట్టుగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా బుద్ధి చెప్తారని కోరుకుంటున్నాము అని తేలిపారు. తెలంగాణ రాష్ట్రం బాగుపడాలన్న ఉద్యమకారుల కలలు నెరవేరాలన్న యువత కోరుకుంటున్నా రామరాజ్యం తెలంగాణలో అమలు కావాలన్నా, భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తేనే జరుగుతుంది. అప్పుడు ఈ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరిపించి ఈ దొంగ పార్టీ లు కళ్ళు తెరిచే విధంగా భారతీయ జనతా పార్టీ పాలన చేసి చూపిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు లెంకపోతుల మధుసూదన్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు కంచుకోట నర్సింలు, బాయిగడ్డ ఐలయ్య, జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు మోటే శ్రీనివాస్ గారు, జిల్లా ఎస్ సి మోర్చ ఉపాధ్యక్షులు సిలివేరు లింగయ్య గారు, పద్మ కృష్ణయ్య గారు, తట్టేపల్లి నరసింహగారు, జిల్లా %దీజీవీ% అధికార ప్రతినిధి శివాజీ,మండల బీజేవైఎం అధ్యక్షులు పాలాధి శ్రీనివాసులు, కొత్తింటి మల్లేష్, పాండురంగారెడ్డి,యుగంధర్,శక్తి కేంద్ర ఇన్చార్జిలు బుసమోని కృష్ణయ్య దాన గళ్ళ మహేష్ బండ వెంకటేష్ కమలేకర్ వెంకటేశ్వర్ జి, స్వామయ్య, భక్తవత్సలా, కంచుకోట మహేష్, కరెడ్ల నరేందర్ రెడ్డి, రావుల రాకేష్, వడ్డే కుమార్,మద్దూరు క్రాంతి, గంధం కోటి, జంగాచారి, మహేందర్, గోగి కార్ నర్సింగ్, గోగికర్ రాహుల్, పుట్నాల శ్రీనివాస్, నక్క శ్రీనివాస్, పద్మ శ్రీనివాస్, పట్నాల సుధాకర్, లెంక పోతుల శివ గౌడ్,భార్గవ లక్ష్మి, తదితరులు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

### - స్పెషల్ ఆఫీసర్ పద్మజ - ఎంపీడీవో నరేందర్ రెడ్డి





యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17): రంగారెడ్డి జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు ప్రతి గ్రామంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలు రోజువారిగా నిర్వహిస్తున్నామని యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మొదటి రోజు ప్లాంటేషన్ ప్రోగ్రాం మరియు ప్రతిజ్ఞ స్వచ్ఛత ఈ సేవ ఉద్దేశించి ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవం లో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో జాతీయ పతాకం ఎగుర వేయడం జరిగింది. స్వచ్ఛత అంటే పరిశుభ్రంగా ఉంచేలా దేశాన్ని సేవ చేయడం మనందరి బాధ్యత గా గుర్తించాలని అన్నారు దేశాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని సూచించారు. గ్రామాలలో ప్రజలు ,ప్రజాప్రతినిధులు, యువకులు యువజన సంఘాల నాయకులు ప్రతి ఒక్కరు వన మహొూత్సవములో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీలత, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మణికొండలో వినాయక లడ్డు 2,66,000



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 16): వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని శివపురి కాలనీ వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన గణనాధుని వద్ద లడ్డు వేలం పాట నిర్వహించగా మణికొండ మాజీ ఎంపిటీసీ ఎం.రాఘవరెడ్డి లడ్డు 2,66,000 రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## లంబోదరుడికి బాయ్... బాయ్...

★గణనాథుని లడ్డు వేల రూ 90,500

★కలశం,దోతి అండ్ కండువా వేలంలో (28,500) (15,500) దక్కించుకున్నారు ★సీతామాజిస్టిక్ అపార్ట్మెంట్ గణేష్ ఉత్సవ సమితి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 17): లంబోదరుడు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న ఆది దేవుని ప్రసాదాలు వేలం పాటతో దక్కించుకున్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సీతాహోమ్స్ కాలనీ సీతామాజిస్టిక్ అపార్ట్మెంట్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల ఉత్సాహాలు ఏర్పాటు ఘనంగా నిర్వహించారు. గణనాథుని లడ్డు ప్రసాదం వేలం పాటలో 90,500 రూపాయలకు పందిరి మౌనిక జగన్ దంపతులు దక్కించుకొని, కలశం మరియు ధోతి కండువా లకు వేలం నిర్వహించగా అందులో వేలం కలశం ఏన్నం శ్రీలత ప్రవీణ్ కుమార్ దంపతులు రూ 28,500.లకు తీసుకున్న మరియు ధోతి -కండువా యాదగిరి సుధారాణి సాయికుమార్ దంపతులు 15,500 దక్కించుకొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ... ఆది దేవుని ప్రసాదం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని కొనియాడారు.ఈ కార్య క్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు బొర్రా సురేందర్ రెడ్డి ,సురభి శ్రీధర్ రావు ,యాదగిరి సాయికుమార్ ,శ్రీనివాస్ మరియు నైతిక రెడ్డి, సాత్విక్ రెడ్డి, అఖిల్, పండు, ఆకాష్, ఫణి, చిట్టి. హేశాంత్, చింటూ, మింటూ,అంజయ్య, రాజు, సంతోష్,అపార్ట్మెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 17) : ప్రజా పాలన దినోత్సవ వేడుకలు కొందుర్గు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ ఎస్సై కృష్ణయ్య తహసీల్దార్ కార్యాలయంపై డిప్యూటి తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయంపై,ప్రభుత్వ కార్యాలయం ముందు వివిద గ్రామాల పంచాయితి కార్యదర్శులు జాతీయ పథకాన్ని ఎగురవేశారు. అనంతరం రాష్ట్ర గీతాన్ని పాడారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ... 1947 భారత దేశారికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికి హైదరాబాద్‌లో నిజాంపాలన కొనసాగుతూన్న సమయంలోటంగుటూరి ప్రకాశం,ఐలమ్మమరి కొంత మంది గొప్ప మేదావులు, తెలంగాణ విముక్తి కోసం జరిగిన సాయుద పోరాటంలో తమ జీవితాలను త్యాగం చేసిన పోరాట యోదులను గుర్తు చేసుకున్నారు. సెప్టెంబర్ 17న ప్రతి సంవత్సరం తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకుంటున్నామ్. తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్17ను ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న సీఐ నరేందర్ రెడ్డి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17) : శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్‌పల్లి గ్రామంలో బురుజు మైసమ్మ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన వినాయక మండపం వద్ద అన్న ప్రసాద కార్యక్రమంలో శంషాబాద్ రూరల్ సీఐ నరేందర్‌రె డ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఆయనను శ్రీనివాస్‌రెడ్డి శాలువాతో సన్మానించారు ఈసందర్భంగా సీఐ నరేందర్‌రెడ్డి మాట్లాడుతు... అందరు శాతియుతంగా ఎలాంటి శాంతి భద్రతలకు ఆటంకం లేకుండ వినాయక నిమర్జన కార్యక్రమంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్ గౌడ్, మల్లికార్జున్, మాజీ వార్డు సభ్యులు పాండురంగారెడ్డి, శ్రీకాంత్ గౌడ్, రవికాంత్‌రెడ్డి, బల్వంత్ రెడ్డి, అరుణ్‌రెడ్డి, చంద్రశేకర్, నవీన్ అశోక్, శ్రీకాంత్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17):తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా మంగళవారం జల్ పల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ వాణి రెడ్డి జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర పోరాటానికి ఎంతోమంది అమరవీరుల ప్రాణాల త్యాగ ఫలితమే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరుల కుటుంబ సభ్యులకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ ఫమిద అఫ్జల్, కే లక్ష్మీనారాయణ, శంషుద్దీన్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుక



తుర్కయంజాలు, మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 17) : ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా అనురాధ రాం రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం దేశంలో విలీనమైన సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించడం ఎంతో శుభ పరిణామమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, కాకుమాను సునీల్,కరాడి శ్రీలత అనిల్ కుమార్, గుండ భాగ్యమ్మ ధనరాజ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిగిలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎస్సై సంతోష్ కుమార్

పరిగి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17)ః పరిగి పట్టణంలో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మంగళ వారం పరిగి పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్ఐ సంతోష్ కుమార్, తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ ఆనంద్ రావు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాచరిక పాలన ముగిసి భారత సమైక్యలో హైదరాబాద్ సంస్థానం భాగమై ప్రజాస్వామిక యుగంలోనికి ప్రవేశించిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజాపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగిందన్నారు. హైదరాబాద్ సంస్థానం విలీనికరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి మరువలేనిదని అన్నారు. ప్రతి ఒక్కరు అతని ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఐక్యమత్యంగా, దేశ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లు కృష్ణ,రమేష్ పోలీస్ సిబ్బంది, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తున్న తహశీల్దార్ ఆనంద్ రావు

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం...



ఎంపీడీవో కార్యాలయానికి సౌండ్ బాక్స్ ప్రదానం చేస్తున్న నాయకులు.

కోటపల్లి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17):కోటపల్లి మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోటపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయం ఎదుట డానియల్, పంచాయతీ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శి, మండలంలోని ఆయా గ్రామా పంచాయతీల ఎదుట పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయానికి కోటపల్లి మండల మాజీ ఉప సర్పంచ్ సంగయ్య స్వామి ప్రధానం చేసిన సౌండ్ బాక్స్ ను మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్ చేతుల మీదుగా కార్యాలయ సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రప్ప, అధికారులు ఉన్నారు.

# గ్రామాలకు మహర్దశ రాబోతుంది : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

- బకాపూర్‌లో బిటి రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



బిటీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే టీఆర్ఆర్.

వికారాబాద్ డెస్క్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17)ఃకాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో గ్రామాల రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బాకాపూర్ గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులు 1.5 లక్షల తో బీటీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలకు, తండాలకు మహర్దశ రాబోతుందన్నారు.పేద మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.ఆరు గ్యారంటీలు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అధికారులు ప్రజాప్రతినిధులు అర్హులైన పేదలందరికీ అందే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన ఈ సందర్బంగా గుర్తు చేశారు.పరిగి నియోజకవర్గ అభివృద్ధి కొరకు నేవీ రాడార్,ట్రిబుల్ ఆర్ లాంటి ఎన్నో ప్రాజెక్టులను ఈ ప్రాంతం కొరకు తీసుకొస్తున్నానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం,రఘునాథరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్,మాజీ సర్పంచ్ శివయ్య ,యూత్ ప్రెసిడెంట్ చిన్న నరసింహ,సత్తయ్య,తిరుమలయ్య, ప్రమోద్, ఆంజనేయులు, గణేష్,శేఖర్ గౌడ్,శ్రీనివాసరెడ్డి,హసీన్ పటేల్,యాదగిరి గౌడ్, భూపతి రెడ్డి, మహిపాల్ రెడ్డి,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



ఎంఆర్ఓ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంఆర్ఓ వెంకటేషం.

బషీరాబాద్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17): బషీరాబాద్ మండల వ్యాప్తంగా మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామపంచాయతీలోనూ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.పోలీస్ స్టేషన్‌లో ఎస్సై గఫార్ సిబ్బందితో కలిసి జెండా ఆవిష్కరించారు.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశం, ఎంపీడీవో కార్యాలయం మండల ప్రత్యేక అధికారి మోహన్ బాబు, విద్యావనరుల కేంద్రంలో ప్రధాన ఉపాధ్యాయులు,వివిధ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ గీతాన్ని తిలకిస్తూ తెలంగాణ అమరులకు నివాళులర్పించారు.

## తాండూరులో జరిగిన ప్రజా పాలన దినోత్సవంలో పాల్గొన్నా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- అధికారులు, నేతలతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17)ః తాండూరు టౌన్ లో మంగళవారం నాడు జరుపుకున్నా తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పలువురు నేతలతో కలిసి ఆయన పాల్గొన్నారు ముందుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తర్వాత సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గం లోని వివిధ సమస్యల గురించి చర్చించారు పలువురిని సబ్ కలెక్టర్‌కు పరిచయం చేశారు అనంతరం తాండూరు పట్టణ సమీపంలోని ఖంజాపూర్ గుట్ట పై జరిగిన శ్రీ విరాట్ విశ్వ కర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమాల్లో తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, మున్సిపల్ చెర్మన్ స్వప్న, సొసైటీ చెర్మన్లు రవి గౌడ్, సురేందర్ రెడ్డి, నేతలు ధరసింగ్, పురుషోత్తం రావు, ప్రభాకర్ గౌడ్, బంటు వేణుగోపాల్, తో పాటు పలువురు కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.



సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## కిష్టాపూర్‌లో వినాయకుడి లడ్డును రూ.35116కు వేలం పాటలో దక్కించుకున్న విఠలయ్య

- సింగప్పగూడలో రూ.26వేలకు లడ్డును దక్కించుకున్న పడమటి నరేందర్ రెడ్డి



కిష్టాపూర్‌లో లడ్డుతో విఠలయ్య.

చేవెళ్ల,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17)ఃచేవెళ్ల మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో హనుమాన్ టెంపుల్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డును వేలం పాటలో గ్రామానికి చెందిన ఈరమల్ల విఠలయ్య రూ. 35116 లకు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో గ్రామయువకులు జగదీష్, అనిల్,డి. అంజయ్య, టి. శివకుమార్, గోపాల్, శంకరయ్య, సత్తయ్య ,మల్లేష్,శ్రవణ్,సునీల్,కిష్టయ్య,సత్యనారాయణ, పాల్గొన్నారు.

★ సింగప్పగూడలో రూ.26వేలకు లడ్డును దక్కించుకున్న పడమటి నరేందర్ రెడ్డి....

చేవెళ్ల మండలం సింగప్పగూడ గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డును వేలం పాటలో అదే గ్రామానికి చెందిన పడమటి నరేందర్ రెడ్డి(రాజ్ న్యూస్ రిపోర్టర్) రూ. 26వేలకు దక్కించుకున్నారు.



.సింగప్పగూడలో లడ్డుతో నరేందర్ రెడ్డి.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



తాండూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ తారాసింగ్.

తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17):తాండూరు మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ శాఖల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి సీఎం సందేశాన్ని విన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ తారాసింగ్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రత్యేకాధికారి మహ్మద్ అబ్దుల్ సత్తార్, స్త్రీ శక్తి భవనం వద్ద ఎంపీడీవో విశ్వప్రసాద్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏడీ రుద్రమూర్తి, మండల విద్యాధికారి కార్యాలయం వద్ద ఎంఈవో వెంకటయ్య, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ఏపీడీ శ్రీలక్ష్మి తదితర కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులతో పాటు పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు జెండాను ఎగుర వేశారు.

తాండూరు మండలం ఎల్మకన్నె సహకార సంఘం వద్ద జిల్లా డీసీసీబీ ఉపాధ్యక్షుడు ఎస్.రవీందర్ గౌడ్, పాల్గొన్న డైరెక్టర్లు.



# బాయ్ బాయ్ గణేశ్... బాలాపూర్ గణేశ్....

● లడ్డు వేలం కార్యక్రమంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



స్థానిక ఎమ్మెల్యే బాలాపూర్ లడ్డు వేలంలో పాల్గొన్నారు.



ఆర్యవైశ్య అన్నదాన విశేషం

బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 17):బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితికి నవరాత్రులు పూర్తి చేసుకొని నిమజ్జనానికి వెళుతున్న గణనాథునికి బాయ్ బాయ్ బాలపూర్ గణేశా అని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు అభినందనలు తెలిపారు. ప్రపంచంలోనే అతి ఖ్యాతిగాంచిన బాలాపూర్ భారీ గణనాథుడి లడ్డు వేలం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి వేలది మందిగా తరలివచ్చిన జనం. స్థానికఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రపంచంలోనే ఖ్యాతి గాంచిన బాలాపూర్ వినాయకుడి లడ్డు అతి పవిత్రమైనదని ఎన్నో మహిమలతో కూడుకున్నటువంటి లడ్డు ప్రతి సంవత్సరం లక్షల్లో వేలం పాట పాడుతున్నారని ఆ భగవంతుడి ఆశీస్సులు ఆ లడ్డు కొన్న వారి పైన మరియు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరి పైన చల్లని చూపు ఉండాలని కోరుకున్నారు. ప్రతి సంవత్సరం విఘ్నేశ్వరుడి పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా అంచలంచలుగా తీర్చిదిద్దిన ఘనత బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితిని అభినందించారు. అంతేకాకుండా నిమర్జనం ఊరేగింపు యాత్రలో అన్ని జాగ్రత్తలు పాటించి ముందుకు సాగాలని గణేష్ ఉత్సవ సమితిని కోరారు. ఆర్యవైశ్య సంఘం నేతృతంలో సంఘ సభ్యులందరూ భక్తులందరికీ అన్నదానం చేయడం చాలా సంతోషకరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ గణేష్ సమితి అధ్యక్షులు, మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబులు అడ్డగా మారిన ప్రభుత్వ కార్యాలయాలు



ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో మందు సీసాలు.

బషీరాబాద్,మేజర్న్యూస్ (సెప్టెంబర్ 17):బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల, బాలురు ఉన్నత పాఠశాల లతో పాటు ప్రభుత్వ శ్రీ శక్తి ఉపాధి హామీ భవనము మందు బాబులకు అడ్డగా మారాయి. అడ్డదిడ్డంగా మద్యం మత్తులో తాగిన సీసాలు పగలగొట్టి తాగిన సీసలు వదిలేసి అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రతిరోజు సీసలు తాగి పగలగొట్టి తాగిన గ్లాసులు బాటిల్ అక్కడనే వదిలేసి తీరా ఉదయాన్నే పరిసరాలు శుభ్రం చేయడానికి వచ్చిన సిబ్బంకి ఇది ఇబ్బంది మారింది.ఇకనైనా పోలీసులు అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకుని అసాంఘిక కార్యకలాపాలు పునరవృతం కాకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు. బాలురు ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో మైదానంలో మద్యం తాగుతూ తాగిన సీసాలు సైతం పగలగొట్టి అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్న పట్టించుకునే నాథుడు కరువయ్యారు అని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# జిల్లాలో కుక్కల జనన నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టాలి

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.



జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న అధికారులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(సెప్టెంబర్ 17):జిల్లాలో కుక్కల జనన నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పశుసంవర్ధక శాఖ అధికారులతో కుక్కల జనన నియంత్రణపై చేపట్టాల్సిన చర్యలపై ఆయన జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో కుక్క కాటుతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారని, కుక్కల బెడదతో ప్రజలు ఎంతగానో భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. కుక్కల ఉత్పత్తిని తగ్గించే దిశగా జిల్లాలో జంతు జన నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేసి కుక్కలకు సంతానోత్పత్తి జరగకుండా ఆపరేషన్ నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టాలని సూచించారు. ఆపరేషన్లకు సంబంధించి టేబుల్స్, లైట్లు సమకూర్చుకోవడంతోపాటు ఆపరేషన్ థియేటర్లో ఏసి ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.జిల్లాల పెద్ద మొత్తంలో కుక్కలను పట్టుకొని జంతు జనన నియంత్రణ కేంద్రాలకు తరలించాలని ఆయన తెలిపారు. రెండు రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసి సెప్టెంబర్ 20 తేదీ నుండి సంతానోత్పత్తి నిరోధక శస్త్ర చికిత్సలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆపరేషన్లకు కావలసిన పరికరాలను, ఇంజక్షన్లు, మందులను అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిపిహెచ్ఓ సదానందం, తాండూర్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ లు ఉన్నారు.

# ఉన్నట్టా..? లేనట్టా..?

● మత్స్య సంపద పెంపుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

● చేప పిల్లల పెంపుకు టెండర్లు వేయాలి

● వట్టినాగులపల్లి మత్స్యకారుల సంఘం అధ్యక్షులు బుడాల అరుణ్‌కుమార్ ముదిరాజ్



చేప పిల్లల దృశ్యం....



బుడాల అరుణ్‌కుమార్

గండిపేట్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 17) : వానొచ్చింది.. వరదొచ్చింది.. చెరువుల్లోకి నీరొచ్చింది.. అయినా ఉచిత చేప పిల్లల జాడే లేదని వట్టినాగులపల్లి మత్స్యకారుల సంఘం అధ్యక్షులు బుడాల అరుణ్‌కుమార్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం వచ్చి రెండు నుంచి మూడు నెలల సమయం దాటిందన్నారు. ఇకచేప పిల్లలు ఎదిగేందుకు అవసరమైన నీళ్లు ఉండకపోవచ్చుని, రాష్ట్రంలో చేపల వేట నమ్ముకొని జీవిస్తున్న 9,136 మత్స్యకారుల కుటుంబాలు జీవనోపాధి విషయంలో ఆందోళన చెందుతున్నారన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి టెండర్ వే సి ఉచిత చేప పిల్లల పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరుకుంటున్నారు.

# దస్తగిరిపేట్ పాఠశాలలో చెట్ల నరికివేతపై విచారణ

● ఉన్నతాధికారులకు అందించనున్న నివేదిక



తాండూరు మండలం దస్తగిరిపేట్ పాఠశాలలో చెట్ల నరికివేతపై విచారణ జరుపుతున్న అటవీ శాఖ సెక్షన్ అధికారి పీర్యానాయక్.



తాండూరు మండలం దస్తగిరిపేట్ పాఠశాలలో విచారణ జరుపుతున్న విద్యాధికారి వెంకటయ్యగౌడ్.

తాండూరు రూరల్,మేజర్న్యూస్(సెప్టెంబర్ 17): తాండూరు మండలం దస్తగిరిపేట్‌లో చెట్ల నరికివేతపై విద్యా,అటవీ శాఖ అధికారులు మంగళవారం విచారణ జరిపారు. ముందుగా మండల విద్యాధికారి వెంకటయ్య వెళ్లి పాఠశాలలో చెట్ల నరికివేతపై ప్రధానోపాధ్యాయుడు సుభాష్‌ను అడిగి తెలుసుకున్నారు. అయితే పాఠశాల ఆవరణలో పురాతన కాలంనాటి చెట్ల వల్ల కోతుల బెడదతోపాటు దోమలు,ఈగలు, చిన్నచిన్న పురుగులు వస్తుండటంతో విద్యార్థులు ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని అటవీ శాఖ అధికారుల అనుమతితోనే చెట్లు నరకడం జరిగిందన్నారు. వీటి ద్వారా రూ.13వేల ఆదాయం వచ్చిందని, దీంతో పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేస్తామన్నారు. తాండూరు అటవీ రేంజ్ అధికారి రాజేందర్ ఆదేశాల మేరకు తాండూరు అటవీ శాఖ సెక్షన్ అధికారి పీర్యానాయక్ తన బృందంతో పాఠశాలను సందర్శించి సమగ్ర వివరాలు సేకరించారు. పాఠశాల ఆవరణలో మొత్తం చెట్లు ఎన్ని ఉన్నాయి, ఎన్ని నరకడం జరిగింది, వీటిలో ఏయే రకాల చెట్లు నరికారు అసలు ఎందుకు నరకాల్సి వచ్చింది, అనుమతి తీసుకున్న చెట్లే నరికారా, ఇతర చెట్లు ఏమైనా నరికారా, ఎన్ని చెట్లు నరికేందుకు అనుమతి తీసుకున్నారు అనే సమగ్ర వివరాలను ప్రధానోపాధ్యాయుడు సుభాష్ ద్వారా సేకరించారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని విద్యాధికారి వెంకటయ్య, సెక్షన్ అధికారి పీర్యానాయక్లు పేర్కొన్నారు. అంతకుముందు పాఠశాలలో అంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వడ్డె శ్రీనివాస్ తోపాటు మరికొందరు పాఠశాలను సందర్శించి చెట్లు నరకడంపై ప్రధానోపాధ్యాయునితో మాట్లాడారు.ఇప్పటికైనా నరికిన చెట్ల స్థానంలో కొత్తవినాటేలా చర్యలు చేపట్టాలన్నారు.

# అవ్వ ఆకలి తీర్చిన కానిస్టేబుల్ లావణ్య



పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన వృద్ధురాలుకు ఆకలి తీరుస్తున్న కానిస్టేబుల్

కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 17 ) : పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉమ్మెంతాల గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు పోలీస్‌స్టేషన్‌కు పిర్యాదు చేయడానికి వచ్చి కుమారుని పిలిపించాలని అక్కడనే ఉండిపోయింది. ఈ క్రమంలో పోలీసులు పిర్యాదు స్వీకరించి కుమారుని పిలిపిస్తామని సర్ది చెప్పారు. మధ్యాహ్నం సమయం కావడంతో అక్కడే ఉన్న కృష్ణమ్మ అనే వృద్ధురాలుకు పోలీస్ కానిస్టేబుల్ లావణ్య తాను తీసుకొచ్చిన లంచ్‌బాక్స్‌ను ఆ వృద్ధురాలుకు ఇచ్చింది, ఈ సంఘటన చూసిన పలువురు అవ్వ ఆకలి గుర్తించిన కానిస్టేబుల్ లావణ్య తీరును పలువురు మెచ్చుకున్నారు. తల్లిదండ్రులను పిల్లలు జాగ్రత్తగా చూసుకోవాలని వారిని రోడ్డుపై వదిలివేయవద్దని ఈఘటన అనంతర లావణ్య చెప్పుకొచ్చింది. శాంతి భద్రతల రక్షణతో పాటు మానవత్వాన్ని చాటుకున్న మహిళ కానిస్టెబుల్ లావణ్య అని పలువురు అభినందించారు.

# మమ్మల్ని అడగడానికి మీరెవరు.. అంత మా ఇష్టరాజ్యమే






చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17): అంత మా ఇష్టరాజ్యమే అంటున్న చౌడాపూర్ మండల పరిధిలోని ఎస్.కె డయాగ్నోస్టిక్ సెంటర్ యజమాని అడగడానికి మీరు ఎవరంటూ అక్కడికి వెళ్లిన స్థానిక ప్రజలను, అధికారులను అనడం విడ్డూరంగా ఉంది. అంతటితో కాకుండా అక్కడ ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ కు అర్హత లేకున్నా రక్త,మూత్ర పరీక్షలు చేయిస్తు నిరుపేదల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డయాగ్నోస్టిక్ సెంటర్ యజమాని, అనారోగ్యంతో ఉండి ఇబ్బందులు పడుతున్న వారికీ డాక్టర్లు రక్త,మూత్ర పరీక్షలు చెయ్యాలంటూ డయాగ్నోస్టిక్ సెంటర్లకు పంపిస్తే వారు తమ ఇష్టం వచ్చినట్టు రిపోర్ట్స్ ను సృష్టిస్తున్నారు. టైఫాయిడ్,మలేరియా,డెంగ్యూ,పసిరికలు ఇతర వ్యాధులు లేకపోయినప్పటికి ఎస్.కె డయాగ్నోస్టిక్ సెంటర్లో మాత్రం అన్ని వ్యాధులు ఉన్నట్టు సృష్టించి రిపోర్ట్స్ ఇస్తున్నారు. చౌడాపూర్ లో రక్త,మూత్ర పరీక్షలు చేసుకున్నవారు మహబూబ్ నగర్ వెళ్లి పరీక్షలు చేయించుకోగ ఇక్కడ వచ్చిన వ్యాధులు అక్కడ రాకపోవడం దాంతో ప్రజలు మాకు ఏదో అయిందని భయందోళనకు గురవుతున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న పత్రిక విలేకరులు,స్థానిక తహసీల్దార్,గ్రామపంచాయతీ కార్యదర్శితో కలిసి ఎస్.కె డయాగ్నోస్టిక్ సెంటర్ని సందర్శించి వివరాలు అడగగా అక్కడ పని చేస్తున్న యువకుడు ఇంటర్ సి.ఇ.సి అయినటువంటి అర్హత లేని వ్యక్తిని పెట్టడమే కాకుండా డయాగ్నోస్టిక్ సెంటర్ పెట్టి సంవత్సరం దాటిపోయిన ఇప్పటి వరకు ఎలాంటి అనుమతులు లేకపోయినా ఉన్నాయని చెప్పడంతో అధికారులే ఇతని ప్రవర్తన విడ్డూరంగా ఉంది అని పై అధికారులకు సమాచారం ఇస్తామని అన్నారు. ఈ విషయం పైన అధికారులు



స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు అధికారులను కోరడం జరిగింది.

# భాజపా ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



జెండా ఆవిష్కరిస్తున్న బిజెపి నాయకులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17): కుల్కచర్ల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని, భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవానీ మండల అధ్యక్షుడు జెమిని సూర్యకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు హాజరై మాట్లాడుతూ...రజాకార్ల పాలన నుండి 1948 తెలంగాణ ప్రజలకువిమోచనం జరిగిన రోజు, ఎన్నో అకృత్యాలు అనుభవించిన తెలంగాణ ప్రజలు ఈరోజును పండుగలా జరుపుకోవాలని ఆన్నారు. తదుపరి భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ దేశాలతో స్నేహంగా వుంటూ భారత దేశ ప్రగతిని ప్రపంచానికి చాటిన వ్యక్తి అని, దేశంలోనే కాకుండా ప్రపంచం మొత్తం ఎక్కడైనా ఈ దేశ ప్రజలు సురక్షంగా వుండడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్రాంరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వర్వాళ్ళ అంజిలయ్య, సీనియర్ నాయకులు సిహెచ్ చంద్రలింగం, బోయిని భీమయ్య, నీరటి కర్ణయ్య, బిజ్జారం రామచంద్రయ్య, మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, యూవ మోర్చా మండలం అధ్యక్షులు చలివేంద్రం మహేష్, పెరమళ్ళ వెంకటేష్, తిరుమలాపూర్ కృష్ణయ్య, కాటన్ పల్లి ప్రవీణ్, రాజేందర్ రెడ్డి, మోహన్ నాయక్, బూరకొండ నర్సింలు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం

- జాతీయ జెండాను ఆవిష్కరించిన తహసీల్దార్ ప్రభులు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17): చౌడాపూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవం తహసీల్దార్ ప్రభులు జాతీయ గీతాన్ని ఆలాపించి జాతీయ జెండాను కార్యాలయం ముందు ఘనంగా ఆవిష్కరించారు. మండల పరిధిలోని చౌడాపూర్,మరికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి, సర్వమంగళ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. రైతు వేదిక ముందు వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాధ్ జాతీయ పథక ఆవిష్కరణ చేయడం జరిగింది. చౌడాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రాజిరెడ్డి జాతీయ పథకం ఆవిష్కరణ చేశారు. విఠలాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శి గోపాల్ నాయక్,ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయురాలు స్వేత జాతీయ పతకం ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభులు,ఆర్ ఐ లింగప్ప,చౌడాపూర్ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,మాజీ సర్పంచ్ పాల నర్సింలు,మాజీ ఉపసర్పంచ్ శివకుమార్,అంగన్వాడీ టీచ్చర్లు,మహిళా సంఘాల నాయకురాలు యువజన సంఘాల నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



కీసర,మేజర్ న్యూస్ (సెప్టెంబర్,17):గోవుల ప్రేమికుడ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి గోపికృష్ణ కాలనీ శ్రీ వేణుగోపాల స్వామి గుడి గోశాలకు ట్రక్ పశుగ్రాసం కోసం (వరి గడ్డి) 21,000/వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ...... దేశం తన కుటుంబమని భావించి నరేంద్ర మోడీ జన్మదిన జరుపుకోవడం ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరూ గోవులను రక్షించాలి అని కోరారు. కార్యక్రమం లో ఆలయ చైర్మన్ జానకి రామ్, సందర్భంగా కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ బిజెపి ప్రధాన కార్యదర్శి రామక్కపేట రవీందర్ రెడ్డి టీ,సూర్య శేఖర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి జూపల్లి నరేష్, పిసిరి పవన్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు బిజెపి కార్యకర్తలు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం.

వికారాబాద్ డెస్క్,మేజర్న్యూస్(సెప్టెంబర్ 17):తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భరత్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిఎల్పిఓ సంధ్య,రైతు వేదిక భవనంలో ఏవో తులసిరామ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాప్రస్థానంలో అత్యంత కీలకమైన రోజు అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పాండు, ఏపీ ఓ రాములు,ఏపిఎం బందయ్య, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు సెగ్మెంట్‌లోని నాలుగు మండలాల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- ఎమ్మెల్యే చేతుల మీదిగా చెక్‌ల పంపిణీ
- రేపటి నుండి ప్రోగ్రామ్స్‌కు శ్రీకారం



తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17): తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రేపటి నుండి అంటే గురువారం నుంచి నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో పర్యటించానున్నారు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్ లతో పాటు మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ నుండి ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలెండర్స్ పొందుతూన్న వారికి గుర్తింపు పత్రాలను తమ చేతుల మీదిగా అందించనున్నారు రేపు మొదటి రోజు ఉదయం 11గంటల ప్రాంతంలో బషీరాబాద్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతం లో యాలల ఎంపీడీఓ కార్యాలయంలో 21 వ తేదీ శనివారం నాడు ఉదయం పూట పెద్దేముల్ ఎంపీడీఓ కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు తాండూరు ఎంపీడీఓ కార్యాలయంలో అదే రోజు సాయంత్రం తాండూరు మున్సిపల్ కార్యాలయం లో చెక్‌లు పంపిణీ చేయనున్నాట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు మంగళవారం నాడు సాయంత్రం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం




లాహోటీ వినాయక మండపం దగ్గర రూ.75వేలకు లడ్డూను దక్కించుకున్న మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 17): వినాయక చవితిని పురస్కరించుకొని ప్రతిష్టించిన వినాయకులను మంగళవారం నిమజ్జనానికి తరలించారు. కొడంగల్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, సభ్యులు, గ్రామస్థులు శోభయాత్ర నిర్వహించి సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. కొడంగల్ పట్టణంలోని కార్గీల్, శాంతినగర్, లాహోటీ, ఆర్యానగర్, బాలాజీనగర్, ఇంద్రానగర్, వడ్డర్‌గల్లీ, కలాల్‌వాడీ, తెలంగ్‌వాడీ, అంబేద్కర్ చౌరస్తా, వినాయక చౌరస్తా తదితర ప్రాంతాల్లో ప్రతిష్టించిన వినాయకులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా యువకులు, చిన్నారులు శోభయాత్రలో నృత్యాలతో ఆకట్టుకున్నారు. లాహోటీ కాలనీ వినాయక మండపం దగ్గర రుద్రారం గ్రామానికి చెందిన విద్యార్థులు నిర్వహించిన కోలాటం ఆకట్టుకుంది. లడ్డూ వేలంలో మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్ పాల్గొని రూ.75వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, జీ.రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, జయతీర్థచారి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్‌జిల్లా దొంగల ముఠా అరెస్ట్ – రిమాండ్‌కు తరలింపు

★జల్సాలకు అలవాటుపడి సోలార్ ప్లాంట్లలో వైర్ల దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితుల అరెస్ట్ ★ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ మండలాల్లో 9 దొంగతనం కేసుల నమోదు ★వివరాలు వెల్లడించిన ఆమనగల్లు సి.ఐ ప్రమోద్‌కుమార్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17): జల్సాలకు అలవాటుపడి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా దొంగల ముఠా సభ్యులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆమనగల్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. రిమాండ్‌కు తరలించబడ్డ ఇరువురు నిందితులపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో 9 కేసులు నమోదై వున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు పట్టుబడ్డ అంతర్‌జిల్లా దొంగల ముఠాకు సంబంధించిన వివరాలను మంగళవారం ఎస్.ఐ వెంకటేష్ తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సి.ఐ వివరిస్తూ కర్నూల్ జిల్లా డోన్ మండలం ద్రోణాచలం గ్రామానికి చెందిన వజ్రగిరి సత్యరాజు (25) వజ్రగిరి మధు (22) అనే వ్యక్తులు తమ కుటుంబంతో కలిసి ఉమ్మడి మహబూబ్‌నగర్ లోని జోగులాంబ గద్వాల జిల్లా ఇటికాల మండలం మునగాల గ్రామానికి ఉపాధికొరకు వలస వచ్చారు. జల్సాలకు డబ్బులు సరిపోక నిందితులు జట్టుగా దొంగతనాలకు పాల్పడేవారని సి.ఐ తెలిపారు. ముందుగా వ్యవసాయ బోర్‌వెల్ మోటర్ల లోని కాపర్ వైర్‌ను దొంగిలించగా వచ్చిన డబ్బులు జల్సాలకు సరిపోకపోవడంతో పెద్ద దొంగతనాల ద్వారా సంపాదించాలని పథకం పన్ని సోలార్ విద్యుత్ తయారయ్యే ప్లాంట్‌లలో కాపర్‌వైర్ దొంగతనానికి పథకం పన్ని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలొని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 9 దొంగతనాలకు పాల్పడినట్లు సి.ఐ వె ల్లడించారు. పథకం ప్రకారం ఈయేడాది జూలై నెలలో ఆమనగల్లు మండలం మేడిగడ్డ శివారులో గల సోలార్ ప్లాంట్‌లో దాదాపు 10 వేల రూపాయల విలువ గల కాపర్ వైర్‌ను దొంగిలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విషయమై ఆమనగల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టగా కేసు విచారణలో అన్ని రకాల సాంకేతికను ఉపయోగించి పక్కా ఆధారలు సేకరించి నిందితులను అధుపులోకి తీసుకోవడం జరిగిందని సి.ఐ వివరించారు. అయితే ఈ ముఠా గతంలో ఉమ్మడి జిల్లాలోని మిడ్జిల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 4 చోట్ల, కల్వకుర్తి పి.ఎస్ పరిధిలో ఒకచోట, అడ్డాకుల్ పి.ఎస్ పరిధిలో ఒకచోట, చిన్నచింతకుంట పి.ఎస్ పరిధిలో ఒకచోట అదేవిధంగా మక్తల్ పి.ఎస్ పరిధిలో ఒకచోట మొత్తంగా 9చోట్ల దొంగతనాలకు పాల్పడి దొంగిలించిన కాపర్‌వైర్‌ను అమ్మగా వచ్చిన డబ్బులను అందరు సమానంగా పంచుకునేవారని నిందితులు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడించినట్లు సి.ఐ తెలిపారు. కాగా ఈనెల 16న మరోమారు ఆమనగల్లుకు చేరుకొని సెల్ టవర్లలో అమర్చిన బ్యాటరీలు దొంగతనం చేయాలని నిందితులు వజ్రగిరి సత్యరాజు, వజ్రగిరి మధు సెల్ టవర్ల కొరకు వెతుకుతూ ఆమనగల్లు – కల్వకుర్తి రోడ్డులోని సేవాలాల్‌గుట్టవద్ద అనుమానాస్పదంగా తిరుగుతూ పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించడంతో వారిని అధుపులోకి తీసుకొని విచారించినట్లు సి.ఐ వెల్లడించారు. అదే విధంగా ముఠాకు చెందిన పరారీలో ఉన్న మిగతా నిందితులను తొందరలోనే అరెస్ట్ చేయడం జరుగుతుందని సి.ఐ ప్రమోద్‌కుమార్ వెల్లడించారు. దొంగతనం కేసును ఛేదించిన ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ , తలకొండపల్లి ఎస్.ఐ శ్రీకాంత్, కానిస్టేబుళ్ళు జాషువా, శివకుమార్, రఘులను ఈ సందర్భంగా సి.ఐ ప్రమోద్‌కుమార్ అభినందించి వీరికి తగిన రివార్డులు అందించేలా పోలీసుఉన్నతాధికారులకు నిదిస్తామని తెలిపారు.

## ఫోర్త్ సిటీ పనులకు త్వరలో శ్రీకారం

★మహేశ్వరాన్ని మున్సిపాలిటీగా చేస్తాం
★రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో వేం నరేందర్ రెడ్డితో కేఎల్ఆర్ చర్చ



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు17): మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా అభివృద్ధి జరగబోతుందని పదేపదే కేఎల్ఆర్ చెప్పిన మాటలు నిజం కాబోతున్నాయి. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఫోర్త్ సిటీలో విద్య, వైద్య, మెట్రో, రహదారుల అభివృద్ధిపై కేఎల్ఆర్ విజన్ తో వెళ్తున్నారని దానికి అనుగుణంగా భవిష్యత్ లో పనులను ప్రారంభిస్తామని కలెక్టర్ శశాంకశర్మ, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు.మహేశ్వరం మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా మార్చితే మరింత అభివృద్ధి చెంది మౌలిక వసతుల కల్పన పెరుగుతుందని కిచ్చెన్న చెప్పారు.విదేశాల్లో ఉన్న మెరగైన విద్యసంస్థలను ఫోర్త్ సిటీలో నెలకొల్పి మన విద్యార్థులకు నైపుణ్యాలను పెంచుతామని కే.లక్ష్మారెడ్డి అన్నారు. భూముల విలువ భారీగా పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి,, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, కృష్ణానాయక్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, రాజునాయక్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమర్జనోత్సవంలో చిన్నారి వేదాన్సీ సందడి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17):మాడ్గుల మండలంలోని కొల్కులపల్లి రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన గణనాథుడి నిమర్జనోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి తాజా మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డిలు తమ మనుమరాలు వేదాన్సీతో కలిసి గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవకమిటి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలం, ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి వేదాన్సీ గణపతిబప్పా మోరియా, జై బోలో గణేష్ మహరాజ్‌కి అంటూ వచ్చిరాని మాటలతో గణనాధుడి నిమర్జనోత్సవంలో చేసిన సందడి అందరిని అమితంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్17కి కచ్చితమైన పేరు వుండదా...? రాచమల్ల సురేష్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): నిరంకుశ నిజాం నవాబుల చెరనుండి 1947సెప్టెంబర్17 స్వాతంత్యం పొంది భారత యూనియన్‌లో కలిసిన హైదరాబాద్ సంస్థానం తెలంగాణ ప్రాంత ప్రజలు నేటికీ వారికి రోజును ఎలా ఏపేరుతో నిర్వహించు కోవాలో తెలియక ఇక్కడి ప్రజలు ఆలోచనలో పడడం గమనార్హమని కాంగ్రెస్ పార్టీ యువనాయకులు రాచమల్ల సురేష్ అన్నారు. రాజకీయ పార్టీలు సెప్టెంబర్17ని కొందరు విమోచన దినోత్సవంగా, ఇంకొందరు ప్రజాపాలన అని ఎన్నో పేర్లతో నిర్వహించు కోవడం ఇక్కడి ప్రజలను అమానించడమే అవుతుందని ఈ సందర్భంగా రాచమల్ల సురేష్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభూత్వాలు ఏకధాటిపై సెప్టెంబర్17ని ఎలా నిర్వహించుకోవాలో ప్రజలను ఒక నిర్ధిష్టమైన పేరును నిర్ణయించాల్సి అవసముందన్నారు. రాజకీయ్యాలకు అతీతంగా రాజకీయ పార్టీలు అఖిపక్షం సమావేశం నిర్వహించి ప్రభూత్వాలు సెప్టెంబర్17ని ఒక పేరుని నిర్ణయించాలని సూచించారు. పోరుగు రాష్టాలైన కర్ణాటకా, మహారాష్ట్ల మాదిరిగా ఒక పేరును తప్పనిసరి చేయాలని అన్నారు. ఆయా రాష్టాల కన్నా ఎక్కువ భాగం హైదరాబాద్ ప్రాంతం ఇక్కడనే వుందన్నారు. ఇప్పటికీ సెప్టెంబర్17ని కచ్చితమైన పేరుతో నిర్వహించక పోవడం ఇక్కడి ప్రజలను అవమానించడమే అవుతుందన్నారు. ఇన్నేళ్ళు అవుతున్నా ఒక పేరు లేక పోవడం సిగ్గు చేటని రాచమల్ల సురేస్ అన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17):ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ ఆవరణలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని సి.ఐ ప్రమోద్‌కుమార్, ఎస్.ఐ వెంకటేష్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎస్ఐలు యాదయ్య, బాల్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్‌గౌడ్, పోలీసు ఉద్యోగులతో కలిసి సి.ఐ ప్రమోద్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణగావించారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నేత రాంరెడ్డి ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన ఖమ్మంపాడు శివప్రసాద్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ మంగళవారం మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేత ఆమనగంటి రాంరెడ్డి స్థానికులతో కలిసి శివప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబీకులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా తామున్నామని భరోసానిచ్చారు. ఆర్థిక సహాయం అందజేత సమయంలో కాంగ్రెస్ నేత ఆమనగంటి రాంరెడ్డి వెంట గ్రామస్థులు, స్థానిక నాయకులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 17): మండలంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలలో జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. పోలీస్టేషన్‌లో సీఐ కె.సీతారం,ఆర్డీవో. తహసీల్దార్ కార్యాలయాలలో తహసీల్దార్ కె.గోపాల్, మండల పరిషత్ కార్యాలయం మండల ప్రత్యేక అధికారి వెంకట్, ఎంఈవో కార్యాలయం ఎంపీడీవో సరిత, గ్రామ పంచాయతీలలో ప్రతేక్య అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకం ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో డీటీ రాజు, డిప్యూటీ తహసీల్దార్ తాజూద్దీన్, ఎంపీవో గీత, సూపరిండెంట్ సులోచన, ఏపీవో రవిందర్‌రెడ్డి, ఆర్ఐ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

★"స్వచ్చతా హి సేవా " కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు గ్రామ పంచాయతీలలో స్వచ్చత ప్రతిజ్ఞ, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించ బడుతుందని ఎంపీడీవో సరిత తెలిపారు.దీనిలో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల ప్రత్యేక అధికారి వెంకట్ పాల్గొని మొక్కలు నాటారు. టీఏలు రవికుమార్, బాల్‌రెడ్డి, గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మణికొండలో మిలాద్ ఉన్ నబి వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 16): మిలాద్ ఉన్‌నబీ పండుగను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో ది సిటిజన్ కౌన్సిల్ మణికొండ సభ్యులు ఉపేంద్రనాద్‌రెడ్డి మరియు షెక్ ఆరిఫ్ మహమ్మద్ ఆద్వర్యంలో విందు ఏర్పాటుచేసి ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు, ఇంచార్జి కార్తిక్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం పండుగలు అయిన రంజాన్, మిలాద్ ఉన్ నబీ, బక్రీద్ పండుగలలో హిందువులు పాల్గొని జరుపుకొవడం సోదర భావానికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో జావీద్ సాబ్, మహమ్మద్, ఐజుద్దిన్ మహమ్మద్, అస్సుద్దిన్, సీతారాం దూళిపాళ, ధనరాజ్, రూపారెడ్డి, వసంతరావు, నవీన్, పద్మారావు, లక్ష్మణరావు, సంఘం శ్రీకాంత్, ఏర్పుల శ్రీకాంత్, శ్రీధర్ సురేఖ, టైగర్ రేఖ, సింధు, మంజు, హసీమ్ మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలలో

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**– పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం.



రోడ్లను శుభ్రం చేస్తున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17) : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యలయం ఆవరణలో 17 నుండి అక్టబర్ 2 వరకు నిర్వహించే స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలో భాగంగా మంగళవారం కౌన్సిల్ సభ్యులు, సిబ్బందితో కలసి మానవహారం, ప్రతిజ్ఞన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం రోడ్లను శభ్రం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన వివిధ రకాల వ్యాదులు దూరమైతాయని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండగరలని గుర్తు చేశారు. చెత్తను రోడ్లపై వేయకుండా ఇంట్లోనే తడిపోడి చెత్తను వేరు చేసి చెత్తబండిలో వేయాలని తెలపారు. 15 రోజుల పాటు జరుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వచ్ఛ మున్సిపాలిటీ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వీరా రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్ కురుమ, నర్రి ధనలక్ష్మి కాశయ్య కురుమ, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, మేనేజర్ అంజన్ రెడ్డి, ఏఈ మహిపాల్, శానీటేషన్ ఇన్స్‌ఫెక్టర్ వాణి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, ఆకిటి బాల్‌రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, భైర ఐలయ్య కురుమ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది

**– పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



పోచారం మున్సిపల్ కార్యలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17) : అనాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది పలకిందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. ఈ స్వేచ్ఛ, స్వతంత్రం మన సొంతం కావడానికి ఎంతో మంది ఈ గడ్డ మీద అసమాన త్యాగాలు చేశారని తెలిపారు. పోచారం మున్సిపాలిటీ కార్యలయం ఆవరణలో చైర్మన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేసి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ చరిత్రలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 చాలా కీలకమైన రోజు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వీరా రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్ కురుమ, నర్రి ధనలక్ష్మి కాశయ్య కురుమ, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, మేనేజర్ అంజన్ రెడ్డి, ఏఈ మహిపాల్, శానీటేషన్ ఇన్స్‌ఫెక్టర్ వాణి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, ఆకిటి బాల్‌రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, భైర ఐలయ్య కురుమ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శోభాయాత్ర బై బై గణేశ

- **చన్గోముల్ గణేష్ లడ్డువేలం 1.25 లక్షలు**
- **దక్కించుకున్న ఆంజనేయులు గౌడ్, యాదగిరి గౌడ్, అన్నదాన ప్రభువులు శ్రీనివాస్ రెడ్డి**

వికారాబాద్ డెస్క్,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17)ః గత తొమ్మిది రోజులపాటు నిష్ఠ నియమాలతో పూజలందుకున్న గణనాథుడు కి భక్తులు వీడ్కోలు పలికారు. మంగళవారం మండల పరిధిలోని చన్గోముల్ గ్రామంలో వినాయకుడి శోభాయాత్ర అత్యంత పవిత్రంగా నిర్వహించారు. యువకులు మహిళలు ఆటపాటలతో పెద్దలు భజనలు సంకీర్తనలతో ఆడి పాడారు. అన్నదాన ప్రభువులుగా శ్రీనివాస్ రెడ్డి భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



వేలం పాటలో లడ్డును దక్కించుకున్న దృశ్యం.

## ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం



దౌల్తాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17)ః వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో ప్రతిష్టించిన 11 రోజుల పాటు పట్వారి కాలనీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు అనంతరం నిమజ్జనోత్సవంలో ఉత్సవ కమిటీ సభ్యులు యువకులు మహిళలు చిన్నారులు భక్తి పాటలతో నృత్యాలు చేస్తూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నిమజ్జనోత్సవానికి తరలించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ మాజీ జడ్పిటిసి పకీరప్ప మాజీ ఉపసర్పంచ్ హన్మప్ప ఏబీఏన్ రీపోటర్ హన్మంతు కే నరేష్ కే రాములు గొల్ల మాణిక్యప్ప యు దేవేందర్ శివనోళ్ల భాస్కర్.ఆర్ చెన్నప్ప. జి పకిరప్ప కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



మెట్లకుంట పీఏసీఎస్ ముందు జాతీయ జెండాను ఎగరవేస్తున్న చైర్మన్ జయక్రిష్ణ

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 17): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని బొంరాస్‌పేట్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మెట్లకుంట గ్రామంలో పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ జయక్రిష్ణ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం గ్రామంలో గ్యాస్ సబ్సిడి లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున మంజూరైన గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పారదర్శకత పాలనతో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నర్సిములునాయుడు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దశరథ్‌యాదవ్, సీనియర్ నాయకులు మల్లేశం నాయుడు, శ్యామయ్యగౌడ్, హజీబాబా, కె.సత్తయ్య, బాబుమీయ, రమణారెడ్డి, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు గ్యాస్ సబ్సిడి గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న చైర్మన్ జయక్రిష్ణ తదితరులు

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 17): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఉడిమేశ్వరం గ్రామ పంచాయతీ ముందు అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన పాలన అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. అనంతరం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటామని గ్రామస్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, మాజీ సర్పంచ్ హన్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, జనార్ధన్, మహేశ్, ప్రసాద్, సాయిలు, అంగన్‌వాడీ టీచర్ రాములమ్మ, ఏఎన్ఎం సత్యమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 17): తెలంగాణ ప్రజాపాన దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 సెప్టెంబరు, 1948న తెలంగాణలో ప్రజాస్వామిక పాలన ఆరంభం కావడంతో ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

# మహర పుస్య అగ్రి ప్రొడక్ట్ కార్మికుడు మృతి

- మద్యం త్రాగి చనిపోయాడు అన్నట్లుగా పిర్యాదు
- లాభాలు గడించే పరిశ్రమ యాజమాన్యం
- కార్మికుల ఆరోగ్యంపైన దృష్టి కరువు


ప్రైవేట్ పరిశ్రమలో మృతి చెందిన వ్యక్తి( సలోజ్ రవిదాస్ )

కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 17 ) : మండల పరిధిలోని చిన్న ఎల్కిచర్ల గ్రామ శివారులో గల మహర పుస్య అగ్రి ప్రొడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో కార్మికుడుగా గత కొన్నినెలలగా విధులు నిర్వహిస్తున్న బిహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి రాత్రి పడుకుని తెల్లారి చూసేసరికి విగత జీవిగా కనిపించాడు. ఈ విషయంపై కొందుర్గు పోలీస్‌స్టేషన్‌లో కార్మికుని బందువు లటోరాజ్‌వంశీ, పిర్యాదు చేశాడు. పిర్యాదుపై పోలీసులు తెలిపిన కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. బిహార్ రాష్ట్రానికి చెందిన సనోజ్ రవిదాస్ (38) రోజువారి విదంగానే సరుకులకు వెళ్ళి తీసుకుని తిరిగి ఫ్యాక్టరిలో ఉన్న రూమ్‌కు వచ్చి యథావిదిగా రాత్రి భోజనం చేసి పడుకున్న తర్వాతా ఉదయం తెల్లవారే సరికి లేవక పోవడంతో తోటివారు గమనించి కప్పుకున్న దుప్పటిని తీయగా అప్పటికే విగతజీవిగా పడి ఉన్నాడని ఊపిరి ఆడక పోవడంతో మృతి చెంది ఉంటాడని గుర్తుంచి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు కార్మికుడు పోలీసులకు వివరించారు. పరిశ్రమలోని రూమ్‌లో నివాసం ఉంటున్న కార్మికుడు మద్యం సేవించడం కారణంగానే మృతి చెందినట్లు పోలీస్ స్టేషన్లో పిర్యాదు అందింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు.

చనిపోయిన కార్మికునిదే తప్పా...

పరిశ్రమలో కార్మికుడు చనిపోతే తప్పా మద్యం సేవించే చనిపోయాడా అన్నట్లుగా పోలీసులకు పరిశ్రమ యజామాన్యం పిర్యాదు చేయించారు. పరిశ్రమలో గంటల తరబడిగా పనులు చేయించడమే తప్ప వారి బాగోగులు వారి అవసరాలను గుర్తించిన దాఖలాలు ఈ పరిశ్రమ యాజమాన్యానికి పట్టడం లేదు నెలలో


మహర పుస్య అగ్రి ప్రొడక్ట్

తరబడిగా ఎలాంటి ఆరోగ్య పరీక్షలు చేయించకుండానే కార్మికుల చేత చేయించడం మూలంగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉంటూ కార్మికుల సంఘాలు కోడై కూస్తున్నారు. పరిశ్రమలో పనిచేసే కార్మికుల విషయంలో వారికి ఎలాంటి ఆరోగ్య పద్ధతి కల్పిస్తున్నారు. ఉన్నత అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది, పరిశ్రమ యాజమాన్యాలు లాభాలపై పెట్టిన దృష్టి ఒక్క కార్మికుల పట్లకూడ దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైన ఉందని పలువురు తోటి కార్మికులు కోరుతున్నారు. పరిశ్రమ యాజమాన్యం నష్ట పరిహారం చెల్లించాల్సిన అవసరం ఉంటుందని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి కార్మిక సంఘాలు సిద్దమవుతున్నట్లు సమాచారం

## విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రాచమల్ల సిద్దేశ్వర్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17) : విశ్వకర్మ జయంతి సందర్బంగా శంషాబాద్ మున్సిపల్‌లో నిర్వహించిన విశ్వకర్మ హోమంలో పూజాకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ రాజీవ్ గాంధీ పంచాయత్ రాజ్ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ పాల్గొని సీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ యునాయకులు బొబ్బిలి శేకర్ తదితర కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు.

## లడ్డూ వేలంలో పాల్గొన్న వైస్‌చైర్మన్ బండి గోపాల్ యాదవ్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని 14 వార్డులో ఇంద్రారెడ్డి కాలనీ రాజీవ్ గ్రుహకల్ప గణనాదుడి వద్ద నిర్వహించిన వినాయకుడి లడ్డూ వేలం పాటలో శంషాబాద్ మున్సిపల్ వైస్‌చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాకర్దల ప్రవీణ్ 40వేలకు ఒక లడ్డూ, సుదర్శన్ ప్రుధ్వీ 32వేలకు మరోలడ్డూను దక్కించుకున్నారు. వారికి శాలువాతో సన్మనించి లడ్డూను అందించారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ సామాజిక చైతన్యానికి స్పూర్తి చిల్కమర్రి నరిసంహా



శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెపెంబర్ 17) : తెలంగాణ ప్రారంతంలో 17 సెపెంబర్ సామాజిక చైతన్యానికి స్పూర్తి దాయకమని ఎస్సీఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు చిల్కమర్రి నర్సింహా అన్నారు. నిజాం నిరంకుశత్వానికి గడీల దోరల భూస్వాముల యొక్క అణచివేతకు వ్యతిరేకంగా తాడిత పీడిత వర్గాల ప్రజలె ఏకమై నిజాం నిర ంకుశత్వాని గద్దె దించిన రోజు సెపెంబర్ 17 అన్నారు. అన్ని జాతులు తమ బ్రతుకు కోసం ఏకమైన మహా ఉధ్యమం సాయుధ పోరాటం కచ్చితంగా సామాజిక విప్లవోధ్యమమన్నారు. ఈ రోజును రాజకీయ పార్టీలు ఎవరికివారు ఇష్టమెచ్చినట్లు జరుపుకోవడం సిగ్గు చేటని ఆయన ఈ సందర్బంగా అన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17) :
సాయిబాలాజీనగర్ కాలనీ స్ట్రీట్ నెంబర్ 3 లో నెలకొల్పిన వినాయక మండపంలో గణనాథ లడ్డును రూ. 1.30 లక్షలకు హర్షవర్ధన్‌రెడ్డి దక్కించుకున్నారు.



రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్ కాలనీలోని గణేష్ లడ్డూ రూ. 1.03 లక్షలకు స్థానికుడు శిరందాసు నరేందర్ దక్కించుకున్నారు.



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పీఎన్‌టీ కాలనీకి చెందిన కీర్తి రిచ్మండ్ విల్లాస్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డువేలంపాటలో రూ. 1.87 కోట్లతో రికార్డు సృష్టించింది. వంద మంది సభ్యులు వేలంలో నాలుగు గ్రూపులుగా విడిపోయారు. నాలుగు గ్రూపులలో ఒక గ్రూపుకు చెందిన 25 మంది ఈ లడ్డును దక్కించుకున్నారు.

## తెలంగాణ పోలీసు అకాడమీలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17) : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజా బహద్దూర్ వెంకట్రామిరెడ్డి తెలంగాణ పోలీసు అకాడమీలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్ అకాడమీ రాణి రుద్రమదేవి సమావేశ మందిర ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, డిప్యూటీ అడ్మిన్ సునిత మోహన్, అసిస్టెంట్ డైరెక్టర్లు సుదర్శన్, భూపాల్, శ్రీనివాస్, పీటీసీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఇండోర్, ఔట్‌డోర్ ఫ్యాకల్టీ, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రజాకార్లకు మించిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

– ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17): ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల అమలును విస్మరించి నియంత విధానాలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ సాగిస్తున్న పాలన రజాకార్లను తలపిస్తున్నదని ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త ఆరోపించారు. గ్యారెంటీ పథకాల అమలు, ప్రజాసమస్యలపై నిలదీస్తున్న విపక్ష పార్టీల నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ అణిచివేయాలని చూస్తున్నట్లు ఆయన విమర్శించారు. ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా మంగళవారం ఆమనగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో బిఆర్ఎస్ నాయకులు, సింగిల్‌విండో ఉద్యోగులు, సిబ్బందితో కలిసి చైర్మన్ గంప వెంకటేష్ జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రజాకారుల హింస, ఆకృత్యాలను తలపించేలా కాంగ్రెస్ ప్రభుత్వం దుష్టపాలన సాగిస్తున్నట్లు మండిపడ్డారు. ప్రజాసమస్యలపై ప్రశ్నించిన విపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేయడం జరుగుతున్నదని గంప వెంకటేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలిస్తేనే తెలంగాణప్రజలకు స్వేచ్ఛావాయువులు దక్కుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, డైరెక్టర్లు జోగు వీరయ్య, శ్రీపాల్, వికాస్, మాజీ ఎంపిటిసి దోనాదుల కుమార్, నాయకులు బాలస్వామి, రమేష్, జయరాం, బాలస్వామి, సుభాష్, సి ఈ ఓ దేవేందర్, అల్లాజీ, పద్మాకర్, రాములు, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పారదర్శకమైన పాలనను అందిస్తున్న ప్రభుత్వం

★మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 17): ప్రజలకు పారదర్శకమైన పాలన అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతందని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. ప్రజాపాలన దినోత్సం పురస్కరించుకుని మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, టీయుఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహరెడ్డి, మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ...నిజాం నిరంకుశపాలన నుండి విముక్తి పొంది స్వతంత్ర్య భారత దేశంలో వీలీనమైన రోజుగా గర్వంగా జరుపుకుంటామని అన్నారు. నాడు నిజాంకు వ్యతి రేకంగా అసువులుబాసిన అమరులు స్మరించుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన స్పూర్తిని కొనసాగిస్తుందని అభయంహస్తంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఒక్కొక్క హామీ నేరవేర్చుకుంటూ సుస్థిరమైన పాలన అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సబావత్ కృష్ణ నాయక్,సీనియర్ నాయకులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, సరికొండ పాండు,కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రశాంత్ కుమార్, సరికొండ జగన్, దంతోజు నర్సింహ చారీ, తాళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీ స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించిన మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17) : నార్సింగి మున్సిపాలిటీలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని ప్రత్యేక చొరవతో నిర్వ హించడం జరు గుతుం దని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్‌చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డిల సమక్షంలో స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలో స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మేరకు మున్సిపల్ సిబ్బందితో ప్రచారం నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. అవగాహనకార్యక్రమాలను సైతం పెంపొందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ కార్యాలయంలో

# ప్రజాపాలన దినోత్సవం



పీఏసీఎస్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ కె.శివకుమార్‌గుప్త

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 17): కొడంగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మురారి, కౌన్సిలర్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పరిపాలన దినోత్సవ వేడుకలు



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17): కుల్కచర్ల మండల వ్యాప్తంగా మంగళవారం ప్రజా పరిపాలనస్వతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత అధికారులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు అధికారులు, రాజకీయ నాయకులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చీర్యాల ఎన్‌జేఆర్ కాలనీలో లడ్డు వేలం పాట

### వేలం పాట రూ.2లక్షల 8 వేలు చీర్యాలలో రికార్డ్



కీసర,మేజర్ న్యూస్(సెప్టెంబర్,17):
మండలంలోని చీర్యాల ఎన్ జే ఆర్ కాలనీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన గణేష్ నవరాత్రుల లడ్డు వేలం పాటలో ఎన్‌జేఆర్ కాలనీకి చెందిన మెట్టు శ్రీకాంత్ రెడ్డి రూ.2,లక్షల 8 రూపాయిలకు కీసర మండలంలో రికార్డు ధరకు, లడ్డు కైవసం చేసుకున్నారు. కాలనీ వాసులు వారిని శాలువాతో సత్కరించి లడ్డును అందజేశారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17):
మండలంలోని చెల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం మరియు రైతు వేదిక దగ్గర ఘనంగా ప్రజాపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ శరణయ్య మాజీ జడ్పీటీసీ పకిరప్ప ఎం. లింగప్ప మారవోని నాగప్ప కోలుమాల శ్యామప్ప చింతకాయల పెద్ద రాములు రాజ్ న్యూస్ రీపోటర్ శేఖర్ సూర్య రీపోటర్ శ్యామ్ సుందర్ పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, ఏఈవో వినయ్ కుమార్, ఆర్ మహేష్, ఎం. పవన్.కే రాజు, కోస్గి రమేష్, ఎం రాజు, అంగన్వాడీ సిబ్బంది మరియు పరిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీ కొని వ్యక్తి మృతి



పరిగి రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17):
ఆగి ఉన్న లారీని బైక్ పై వెళ్తున్న వ్యక్తి అతి వేగంగా ఢీ కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటక సేడం జిల్లా గ్రామం కానగడ్డకు చెందిన చాకలి రాజు( 38) భార్యా పిల్లలతో కలిసి మోయినాబాద్‌లో ఉంటున్నాడు. మంగళవారం చింతల చెరువు వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొని మృతి చెందాడు. ద్విచక్ర వాహనం నెంబరు కే ఏ32 హెచ్ హెచ్ 6456 నెంబర్ బైక్‌పై మృతుడు చింతలచెరువు దగ్గర ఆగి ఉన్న లారీ నెంబర్ టీఎస్ 34 టిఏ 3456 లారీని ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుప త్రికి తరలించి పోస్టుమార్టం చేయించినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 17): బైక్ అదుపు తప్పి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బొంరాస్‌పేట్ మండలంలో చోటు చేసుకుంది. ఇబ్రహింపూర్ తండాకు చెందిన మధునాయక్ (20) బొంరాస్‌పేట్ నుంచి బురాన్‌పూర్ వెళ్తున్న క్రమంలో మూలమలుపులో బైక్ అదుపు తప్పి కిందపడిపోయాడు. ఈ సంఘటనలో తీవ్ర గాయాలు కావడంతో గమనించిన స్థానికులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి హన్మ్యనాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మధునాయక్

## గణేష్ ఉత్సవ సమితి లడ్డూ వేలం

### గంగపుత్రసంఘం గణేష్ ఉత్సవ సమితి లడ్డూ వేలం

హైదరాబాద్ మేజర్ న్యూస్ : సబ్జీ మండి లోని గంగపుత్రసంఘం గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక లడ్డు వేలంపాటలో కుడుముల రాకేష్ 2.16.000/-లకు లడ్డును సొంతం చేసుకున్నారు గంగపుత్ర సంఘం ఈ సందర్భంగా అధ్యక్షులు అనందేశి విజయ్ కిషోర్ ప్రధాన కార్యదర్శి ఆనందేశి వేణు బాబు,గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు నాసా వినయ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి ఎంకర్ల లవన్ గణేషు ఉత్సవ సమితి మరియు గంగపుత్ర సంఘం సభ్యులు కుడుముల రాకేష్ నీ ఘనంగా సన్మానం చేశారు.

## కేసారంలో వినాయకుడి లడ్డును రూ.2లక్షల11వేలకు వేలం పాటలో దక్కించుకున్న కాసుల మహేందర్ గౌడ్(చేవెళ్ల)



మహేందర్ గౌడ్‌కు లడ్డును అందజేస్తున్న దృశ్యం.

చేవెళ్ల,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17):చేవెళ్ల మండల పరిధిలోని కేసారం గ్రామంలో హనుమాన్ టెంపుల్ దగ్గర వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డును వేలం పాటలో గ్రామానికి చెందిన కాసుల మహేందర్ గౌడ్(చేవెళ్ల) రూ.2లక్షల11వేలకు దక్కించుకున్నాడు.లడ్డును ఉత్సవ కమిటీ సభ్యులు మహేందర్ గౌడ్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జన ఉత్సవాలు



రెయిన్ బో పాఠశాల విద్యార్థుల కోలాటం

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 17):
వినాయక చవితి సందర్భంగా ప్రతీష్టించిన వినాయకులకు భక్తులు 10 రోజుల పాటు పూజలు నిర్వహించి మంగళవారం నిమజ్జనానికి తరలించారు. బొంరాస్‌పేట్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో వినాయకుల శోభయాత్ర నిర్వహించి చిన్నారులు, యువకుల ఆటాపాటల నడుమ సమీప చెరువుల్లోకి నిమజ్జనం చేశారు. రెయిన్ బో పాఠశాల విద్యార్థులు బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని వినాయక మండపం దగ్గర నిర్వహించిన కోలాటం ఎంతో ఆకట్టుకుంది. మెట్లకుంటలో నిర్వహించిన వినాయక శోభయాత్ర కన్నుల పండగగా కొనసాగింది. మహిళలు కోలాటం, ఆటాపాటలతో వినాయకులను నిమజ్జనానికి సాగనంపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి.రాఘవేందర్‌యాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మెట్లకుంటలో వినాయక నిమజ్జనంలో మహిళల కోలాటం

# లడ్డూ దక్కించుకున్న భక్తులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 17) ః వినాయక నిమజ్జనం సందర్భంగా ఉత్సవ కమిటీల ఆదర్యంలో లడ్డూ ప్రసాదం వేలం వేయగా భక్తులు దక్కించుకోవడానికి పోటీపడ్డారు. చేవెళ్ల మండలంలోని ఖానాపూర్ గ్రామంలో వినాయక లడ్డూ ప్రసాదం రూ.6.63లక్షలకు కొత్తకాపు బ్రదర్స్, జర్నలిస్టు కాలనీలో రూ.3.71లక్షలకు ఎస్‌పీ గ్రూప్ సభ్యులు, రావులపల్లి గ్రామంలో పెద్ద లడ్డూ పట్లోళ్ల ప్రకాష్‌రెడ్డి రూ.2.05లక్షలు, ఇబ్రహీంపల్లి గ్రామంలో మొదటి లడ్డూ రూ.1.76లక్షలకు మల్లయ్య, రెండవ లడ్డూ రూ.1.17లక్షలకు ఎన్ను లక్ష్మారెడ్డి, పామెన గ్రామంలో రూ.1.30లక్షలకు తుమ్మలపల్లి





వినయ్‌కుమార్, గౌతమ్, సీపీఐ కాలనీలో రూ.1.20లక్షలకు నరసింహాలు అండ్ బ్రదర్స్, మల్కాపూర్ గ్రామంలో రూ.1.14లక్షలకు బక్కరెడ్డి యాదిరెడ్డి, కందవాడ హనుమాన్ టెంపుల్ లడ్డూ రూ.1.07లక్షలకు న్యాయవాధి కృష్ణాగౌడ్, మీర్జాగూడ గ్రామపంచాయతీ వద్ద లడ్డూ రూ.86వేలకు తిరుమలి ప్రభు, రావులపల్లి గ్రామంలో చిన్న లడ్డూ రూ.60వేలకు బూర్ల అంజన్‌కుమార్, మల్కాపూర్‌లో చాకలి వెంకటేష్ రూ.62వేలకు, జైపాల్ రూ.23వేలకు దక్కించుకున్నారు.

# విఘ్నాలను తొలగించే ఆది దేవుడు బొజ్జ గణపయ్య

★నవచైతన్యకాలనీ గణనాధుడికి పూజలు నిర్వహించిన ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర నేత పాపిశెట్టి రాము





ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17): విఘ్నాలను తొలగించే ఆది దేవుడు బొజ్జ గణపతి అని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నేత పాపిశెట్టి రాము అన్నారు. భక్తులందరిచే తొలిపూజ అందుకునే వినాయకుడి కరుణకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా వుండాలని ఆయన ఆకాంక్షించారు. ఆమనగల్లు మున్సిపాలిటి 5వ వార్డు పరిధిలోని నవచైతన్య కాలనీలో ఏర్పాటుచేసిన గణనాధుడి ఉత్సవమండపాన్ని మంగళవారం పాపిశెట్టి రాము సందర్శించారు. ఈసందర్భంగా ఉత్సవకమిటి సభ్యులు, స్థానికులతో కలిసి ఆయన గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవకమిటి ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని పాపిశెట్టి రాము ప్రారంభించారు. అంతకుముందు స్వామివారి దర్శనానికి విచ్చేసిన ఆయనను నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు పులికంటి పెద్ద మైసయ్య, చిన్న మైసయ్య, రాజేష్, మురళి, మహేష్, రాజేష్, కొమ్ము వెంకటయ్య, లండం మహేష్ ; భక్తులు, కాలనీవాసులు ఉన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

▶▶ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ▶▶ తొర్రూర్ లో ముగిసిన టిపిఎల్ టోర్నమెంట్ ▶▶ విజేతలకు బహుమతులు అందజేసిన మల్ రెడ్డి రంగారెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి





తుర్కయంజాలు, మేజర్వ్ న్యూస్,(సెప్టెంబర్ 17) : విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు.మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూరులో నిర్వహించిన టీపీఎల్ విజేతలకు మల్‌రెడ్డి రంగారెడ్డి బహుతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో గత పాలకులు క్రీడలను నిర్లక్ష్యం చేయడంతో గ్రామీణ యువతీ యువకులు ఆటలకు దూరమయ్యారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తోందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా మైదానాల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు ఆటలు, చదువు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చూస్తోందన్నారు. కేసీఆర్ హయాంలో ఎల్బీనగర్‌లోని ఇండోర్‌స్టేడియం భ్రష్టుపట్టిపోయిందని, కేవలం శుభకార్యాలకే అది వినియోగిస్తున్నారని ఆరోపించారు.ఆ స్టేడియాన్ని మళ్లీ వాడుకలోకి తెచ్చే విధంగా చూస్తామని మల్‌రెడ్డి రంగారెడ్డి వెల్లడించారు. ఎల్బీనగర్ స్టేడియం మరమ్మతుల నిమిత్తం రూ.50కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని తొర్రూరులో క్రీడా మైదానం ఏర్పాటుకు స్థలం చూడాలని అధికారులను మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదేశించారు. అనంతరం రాష్ట్ర రోడ్ల కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్టాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ తమ నైపుణ్యాన్ని చాటుకోవాలన్నారు. ఆటగాళ్ల నైపుణ్యం గ్రామం, మండలం, జిల్లా,



రాష్ట్ర, దేశ స్థాయిలో ఎదగాలని రాంరెడ్డి ఆకాంక్షించారు. విద్యార్థుల్లో దాగివున్న టాలెంట్‌ను వెలికి తీసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అనంతరం టీపీఎల్ విన్నర్ సంరెడ్డి ఓంకార్ రెడ్డి టీమ్ కు రూ.1.11లక్షలు, రన్నరప్ వంగేటి నరేందర్‌రెడ్డి టీమ్‌కు రూ.50,055లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, సోలిపురం వెంకటరామిరెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి, డి.రాజుగుప్తా, శ్రీపాల్‌రెడ్డి, గ్రామ యువకులు, టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రేత అరెస్ట్ – రిమాండ్‌కు తరలింపు

★పట్టుబడ్డ నిందితుడి నుండి 27గ్రాముల గంజాయి స్వాధీనం, పరారీలో మరో నిందితుడు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న అదే గ్రామానికి చెందిన ఒక యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సి.ఐ శివప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ముద్విన్ గ్రామానికి చెందిన పెయింటింగ్ పనిచేసుకునే మహ్మద్ అబ్బాస్, ఆమనగల్లుకు చెందిన పవన్ అనే ఇద్దరు యువకులు హైద్రాబాద్ దూల్‌పేట్‌లో గంజాయి కొనుగోలు చేసి ముద్విన్ గ్రామంలో విక్రయించడంతో పాటు గంజాయి సేవించేవారని తెలిపారు. కాగా ఈనెల 16న ముద్విన్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల సమీపంలో ఇద్దరు యువకులు గంజాయి సేవిస్తున్నారన్న విశ్వసణీయ సమాచారం మేరకు పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని నిందితుడు అబ్బాస్ వద్ద ఉన్న 27 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇద్దరు నిందితుల్లో పవన్ అనే యువకుడు పరారీలో ఉండగా పట్టుబడ్డ అబ్బాస్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదుచేసి మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు సి.ఐ వెల్లడించారు. గంజాయి విక్రేతను అరెస్ట్‌చేసిన కడ్తాల్ ఎస్.ఐ వరప్రసాద్, కానిస్టేబుళ్ళు రాంకోటి, రాజశేఖర్, శాంసన్‌లను ఈ సందర్భంగా సి.ఐ శివప్రసాద్ అభినందించారు. పరారీలో ఉన్న ఆమనగల్లుకు చెందిన పవన్‌ను తొందరలోనే అరెస్ట్‌చేయడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి సేవించినా, క్రయ, విక్రయాలకు పాల్పడితే వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని సి.ఐ శివప్రసాద్ తెలిపారు.

## మైసిగండిలో తలనీలాలు ప్రోగుచేసుకునే హక్కుకు వేలంపాట

★రూ.2.12 లక్షలకు హక్కును దక్కించుకున్న హైద్రాబాద్‌కు చెందిన దుర్గాప్రసాద్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయం ఎదుట ఒక యేడాది కాలంలో తలనీలాలు ప్రోగుచేసుకునే హక్కుకు మంగళవారం బహిరంగ వేలం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ రామావత్ లక్ష్మీసిరోళీ, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి దేవాదాయ, ధర్మాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణిత్‌కుమార్ హాజరై వేలంపాటకు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వేలం పాటకు 5మంది పోటీపడగా హైద్రాబాద్‌కు చెందిన దుర్గాప్రసాద్ అనే వ్యక్తి మైసమ్మ ఆలయం ఎదుట తలనీలాలు ప్రోగుచేసుకునే హక్కును 2లక్షల, 12వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. అదే విధంగా గత యేడాది నిర్వహించిన వేలానికి 2లక్షల 3వేల రూపాయలు పలుకగా మంగళవారం నిర్వహించిన వేలం పాటలో 2లక్షల 12వేల రూపాయలు పలికిందని ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారిణి స్రేహలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు



షాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17) : భారత ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజు వేడుకలు షాబాద్ మండల కేంద్రంలో మంగళవారం కేక్ కట్ చేసి షాబాద్ ప్రాథమిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశం గర్వించదగ్గ నాయకుడు భారత ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. దేశాన్ని 70 సంవత్సరాలుగా పట్టి పీడిస్తున్న ఆర్టికల్ 370 ని రద్దు చేసి జమ్మూకాశ్మీరు భారతదేశంలో విలీనం చేసి తీవ్రవాద సమస్యలను శాశ్వితంగా పరిష్కరించాడన్నారు. ఓటమి ఎరుగని నేతగా గుర్తింపు పొందిన మోదీ పెద్దనోట్ల రద్దు, జీఎస్టీఆర్టికల్ 370 లాంటి చారిత్రాత్మక నిర్ణయాలలో దేశాన్ని పట్టిష్టపరిచారన్నారు. ప్రపంచదేశాలు సైతం భారత్ వైపుచూసే విధంగా మోదీ పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి కూతురు మహేందర్, బీజేపీ సీనియర్ నాయకులు పీసం సతీష్ రెడ్డి, మండల అధ్యకుడు కిరణ్ మండల యువమోర్గా ఉపాధ్యాక్షుడు హరికృష్ణ నాయకులు నవీన్, మల్లేష్, నర్సిములు బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.